RNI.No. TELTEL/2010/32434

# అన్వేషనేత్రం

ఎడిటర్ : గోళ్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 5 | ఆదివారం 26 ఏప్రిల్ 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00




## ఇరాన్ నాయకుల మధ్య విభేదాలు..

యుద్ధం మొదలైన తొలి రోజునే అగ్ర నాయకత్వాన్ని కోల్పోయినప్పటికీ అమెరికా, ఇజ్రాయెల్ దాడులను ఇరాన్ ధీటుగా ఎదుర్కొని ప్రపంచాన్ని అబ్బురపరిచింది. అధికారాలను, బాధ్యతలను ఎక్కడికక్కడ వికేంద్రీకరించడంతో అన్ని విభాగాలు చక్కటి సమన్వయంతో అమెరికా, ఇజ్రాయెల్‌పై ఎదురుదాడికి దిగాయని విశ్లేషణలు వినిపించాయి. అయితే ప్రస్తుతం ఇరాన్ నాయకులు, కీలక అధికా రుల మధ్య అంతర్గత విభేదాలు మొదలైనట్టు వార్తలు వస్తున్నాయి .

2



## ప్రధాని మోదీ తెలంగాణ పర్యటనకు ముహూర్తం ఫిక్స్.. భారీ అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం..

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలంగాణలో వచ్చే నెల 9వ తేదీన పర్యటించనున్నారు. ప్రధాని పర్యటనలో భాగంగా సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో భారీ బహిరంగ సభ నిర్వహించే అవకాశం ఉంది. ఈ పర్యటనలో ప్రధానంగా రాష్ట్రంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రధాని శంకుస్థాపన చేయనున్నారని తెలుస్తోంది. అలాగే ఇప్పటికే పూర్తయిన కొన్ని ప్రాజెక్టులను జాతికి అంకితం చేసే కార్యక్రమాలు కూడా ఉండే అవకాశముంది.

2



## కవిత తెలంగాణ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు: కిరణ్ కుమార్ రెడ్డి

కల్వకుంట్ల కవిత కొత్త పార్టీపై కాంగ్రెస్ భువనగిరి లోక్‌సభ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ రాష్ట్ర సేన పార్టీ పెట్టినందుకు ఆమెకు ధన్యవాదాలు తెలిపారు. అమ్మగా జేబులు చూసి కాదని.. కడుపు చూసి పాలిస్తానని కవిత చెప్పారని ప్రస్తావించారు.

2



## హైదరాబాద్‌లో భారీగా లొంగిపోయిన మావోయిస్టులు..

2

# కవిత పార్టీ పేరు తెలంగాణ రాష్ట్ర సేన (టిఆర్ఎస్)

- పార్టీ పేరు ప్రకటించిన కవిత
- కేసీఆర్ రాజకీయ పరిణితి కోల్పోయారు
- మారిన మరబొమ్మ కేసీఆర్
- ప్రజల కోసం కొట్లాడాల్సిన ప్రతిపక్ష నేత కేసీఆర్ ఎక్కడ?
- గుంట నక్కల, తోడేళ్ల చేతిలో బందీ అయిన మనిషి
- ఇప్పుడు మనమే ప్రతిపక్షం
- రెండేళ్ల తర్వాత అధికారంలోకి వస్తాం
- కల్వకుంట్ల కవిత



2లో



తెలంగాణ రాజకీయాల్లో ఎన్నో రోజుల ఉత్కంఠకు నేటితో తెరపడింది. కల్వకుంట్ల కవిత తన పార్టీ పేరును తెలంగాణ రాష్ట్ర సేనగా ప్రకటించారు. పార్టీ జెండాను కూడా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత, తన తండ్రి కేసీఆర్‌పై కవిత ఘాటు విమర్శలు చేశారు.ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ..'ఫాంహౌస్ వీడి కేసీఆర్ బయటకు రాకపోవడాన్ని తీవ్రంగా తప్పుపడుతున్నా. కేసీఆర్ రాజకీయ పరిణితి కోల్పోయారు. ప్రజల కోసం కొట్లాడాల్సిన ప్రతిపక్ష నేత కేసీఆర్ ఎక్కడ?. అధికారం వచ్చాక ఆయన మరకారం కోల్పోయారు. మారిన మరబొమ్మ కేసీఆర్. మాటల మనిషి, మర మనిషి, మారిన మనిషి కేసీఆర్. ఎక్కడ కష్టం వచ్చినా ఆ సారు రారు.

## ఆర్టీసీ బలోపేతానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది: మంత్రి పొన్నం ప్రభాకర్

తెలంగాణ ఆర్టీసీని మరింత బలోపేతం చేయడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ (వీఱఅఱర్‌వతీ్రాశీఅఝఎ్రాతీఝఎష్ట్రుఝతీ) వ్యాఖ్యానించారు. రెండు రోజుల పాటు జరిగిన సమ్మె సమయంలోనే కార్మికులతో పలుమార్లు చర్చలు జరిపామని, వారి ప్రధాన డిమాండ్లను పరిష్కరించామని పేర్కొన్నారు. ఈరోజు (శనివారం) ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్‌లు. అధికార ప్రతినిధులు, కాంగ్రెస్ డీసీసీ అధ్యక్షులతో మంత్రి పొన్నం ప్రభాకర్ జూమ్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు.

2



## అజారుద్దీన్, కోదండరావ్ ఎకు ఊరట.. అందుకు లైన్ క్లియర్

హైదరాబాద్:

మంత్రి అజారుద్దీన్, సీనియర్ నేత కోదండరామ్‌లకు పెద్ద ఊరట లభించింది. వీరిద్దరి ఎమ్మెల్సీ అభ్యర్థిత్వాలకు లైన్ క్లియర్ అయింది. వీరి ఎమ్మెల్సీ అభ్యర్థిత్వాల ఫైల్‌పై గవర్నర్ సంతకం చేశారు. గవర్నర్ కోటా ఎమ్మెల్సీలపై త్వరలో గెజిట్ నోటిఫికేషన్ వెలువడనుంది. గవర్నర్ కోటా ఎమ్మెల్సీలపై గత మూడు సంవత్సరాలుగా వివాదం కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో అజారుద్దీన్ మంత్రి పదవికి గండం ఏర్పడింది. ఈ నెల 30 లోగా ఎమ్మెల్సీగా ఎంపిక కాకపోతే.. అజారుద్దీన్ మంత్రి పదవి కోల్పోయే ప్రమాదం వచ్చింది. ఇప్పుడు గవర్నర్ సంతకం చేయడంతో అతడికి ఊరట లభించింది.




నా ఆత్మీయ సహాయకులు సబితా మేడమ్ వెంకట్ రెడ్డీ సార్ కు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు



వెంకట్ రెడ్డీ సార్ కుటుంబానికి ఆ యేసుక్రీస్తు ప్రభువు మంచి ఆరోగ్యం అయిస్సు ఇచ్చి కాపాడి దీవించి దీవెనకరంగా చేయనుగాక ఆమేన్

గోళ్ళ రమేష్ సీనియర్ జరలిస్ట్
లీడర్ అన్వేషనేత్రం ఎడిటర్

# కవిత పార్టీ పేరు తెలంగాణ రాష్ట్ర సేన(టిఆర్ఎస్)

### పార్టీ పేరు ప్రకటించిన కవిత
### కేసీఆర్ రాజకీయ పరిణితి కోల్పోయారు
### మారిన మరబొమ్మ కేసీఆర్
### ప్రజల కోసం కొట్లాడాల్సిన ప్రతిపక్ష నేత కేసీఆర్ ఎక్కడ?
### గుంట నక్కల, తోడేళ్ల చేతిలో బందీ అయిన మనిషి
### ఇప్పుడు మనమే ప్రతిపక్షం
### రెండేళ్ల తర్వాత అధికారంలోకి వస్తాం



కల్వకుంట్ల కవిత

మేడ్చల్- మల్కాజిగిరి అన్వేషనేత్రం ప్రతినిధి

తెలంగాణ రాజకీయాల్లో ఎన్నో రోజుల ఉత్కంఠకు నేటితో తెరపడింది. కల్వకుంట్ల కవిత తన పార్టీ పేరును తెలంగాణ రాష్ట్ర సేనగా ప్రకటించారు. పార్టీ జెండాను కూడా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత, తన తండ్రి కేసీఆర్‌పై కవిత ఘాటు విమర్శలు చేశారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ..'ఫాంహౌస్ వీడి కేసీఆర్ బయటకు రాకపోవడాన్ని తీవ్రంగా తప్పుపడుతున్నా. కేసీఆర్ రాజకీయ పరిణితి కోల్పోయారు. ప్రజల కోసం కొట్లాడాల్సిన ప్రతిపక్ష నేత కేసీఆర్ ఎక్కడ?. అధికారం వచ్చాక ఆయన మరకారం కోల్పోయారు. మారిన మరబొమ్మ కేసీఆర్. మాటల మనిషి, మర మనిషి, మారిన మనిషి కేసీఆర్. ఎక్కడ కష్టం వచ్చినా ఆ సారు రారు. గుంట నక్కల, తోడేళ్ల చేతిలో బందీ అయిన మనిషి. అదే మన కేసీఆర్ అయితే పాలమూరు దగ్గర కుర్చీ వేసుకుని మరీ పనులు పూర్తి చేసేవారు. తెలంగాణ వదిలిపెట్టి కేసీఆర్ ఇతర రాష్ట్రాలు తిరిగారు. నేను అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పకపోతే ప్రజలే బయటకు లాగి సమాధానం చెప్పిస్తారు. కేసీఆర్ మారతారేమో అని చూశా. ఇళ్లు, భూములు అమ్ముకుని రాష్ట్రం కోసం పోరాటం చేసిన ఉద్యమకారులను ఏం చేశారు. తెలంగాణ ఉద్యమకారుల మీద కర్రలతో దాడులు చేసిన వారికి పదవులు ఇచ్చారు. ఉద్యమకారులకి మర్యాద ఇచ్చారా?. కేసీఆర్ మారిపోయారు కాబట్టే నేను యుద్ధం చేస్తున్నా. మనకు ప్రాణాలు అడ్డంపెట్టి పోరాడే సైన్యం కావాలి. నేను ఏం తప్పు చేశానని నన్ను పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. కాళేశ్వరం మీద మాట్లాడితే సస్పెండ్ చేస్తారా?. అవినీతి చేసిన పందికొక్కులని కేసీఆర్ పక్కన పెట్టుకున్నారు. ఎదురుగా నిలబడి కొట్లాడతా.. నాతో కలిసి పోరాడుతారా?. ఇప్పుడు మనమే ప్రతిపక్షం. రెండేళ్ల తర్వాత అధికారంలోకి వస్తాం. మూడు పార్టీలు అవినీతి, బంధుప్రీతి, అధర్మంతో నిండిపోయాయి' అని అన్నారు.

## ఇరాన్ నాయకుల మధ్య విభేదాలు..

### లీక్ అయిన రహస్య లేఖలో ఏముంది..

హైద్రాబాద్ అన్వేషనేత్రం ప్రతినిధి

యుద్ధం మొదలైన తొలి రోజునే అగ్ర నాయకత్వాన్ని కోల్పోయినప్పటికీ అమెరికా, ఇజ్రాయెల్ దాడులను ఇరాన్ ధీటుగా ఎదుర్కొని ప్రపంచాన్ని అబ్బురపరిచింది. అధికారాలను, బాధ్యతలను ఎక్కడికక్కడ వికేంద్రీకరించడంతో అన్ని విభాగాలు చక్కటి సమన్వయంతో అమెరికా, ఇజ్రాయెల్‌పై ఎదురుదాడికి దిగాయని విశ్లేషణలు వినిపించాయి. అయితే ప్రస్తుతం ఇరాన్ నాయకులు, కీలక అధికారుల మధ్య అంతర్గత విభేదాలు మొదలైనట్టు వార్తలు వస్తున్నాయి . ఇటీవల మొజ్తబా ఖమేనీకి కొందరు నాయకులు, అధికారులు పంపిన ఒక రహస్య లేఖ వెలుగులోకి రావడంతో, ఇరాన్ నాయకత్వంలో విభేదాలు ఉన్నట్టు బహిర్గతమైంది. ప్రస్తుతం ఇరాన్‌లో ముఖ్యంగా రెండు వర్గాలు కనిపిస్తున్నాయి. మొదటి వర్గం.. కఠిన వైఖరి ఉన్న అతివాదులు. రెండో వర్గం.. చర్చలకు సిద్ధంగా ఉన్న మితవాదులు. అమెరికాతో చర్చల విషయంలో ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ తీవ్ర వ్యతిరేకంగా ఉన్నారట. ప్రస్తుతం కీలక నిర్ణయాలు ఐఆర్‌జీసీ చేతుల్లోకి వెళ్లినట్టు సమాచారం. అతివాదులు, మితవాదుల మధ్య అణు ఒప్పందంపై తీవ్ర విభేదాలు కొనసాగుతున్నాయని తెలుస్తోంది. ఇరాన్ ఆర్థిక పరిస్థితి ప్రమాదకరంగా ఉందని, అణు సమస్యపై అమెరికాతో తీవ్రంగా చర్చలు జరపడం తప్ప మరో మార్గం లేదని ఖమేనికి రాసిన రహస్య లేఖలో మితవాదులు పేర్కొన్నారు. ఆ లేఖలో మహమ్మద్ బఘేర్ ఘాలిబాఫ్, అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్, విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చి, ముస్తఫా పౌర్ మొహమ్మది వంటి ప్రముఖుల సంతకాలు ఉన్నట్లు సమాచారం. ఈ కీలక నాయకులు అమెరికాతో చర్చలు సాగించాలని కోరుకుంటున్నారు. మరోవైపు అమెరికా డిమాండ్లకు తలొగ్గకూడదని, అణు కార్యక్రమంపై ముందుకు వెళ్లాలని ఐఆర్‌జీసీ సహా అతివాద వర్గాలు భావిస్తున్నాయట. అమెరికాతో చర్చలు జరపాలా లేక ఘర్షణను కొనసాగించాలా అనే విషయంలో నాయకత్వంలో పెరుగుతున్న విభేదాలను తాజా లేఖ బహిర్గతం చేసింది.

## ప్రధాని మోదీ తెలంగాణ పర్యటనకు ముహూర్తం ఫిక్స్.. భారీ అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం..

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలంగాణలో వచ్చే నెల 9వ తేదీన పర్యటించనున్నారు. ప్రధాని పర్యటనలో భాగంగా సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో భారీ బహిరంగ సభ నిర్వహించే అవకాశం ఉంది. ఈ పర్యటనలో ప్రధానంగా రాష్ట్రంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రధాని శంకుస్థాపన చేయనున్నారని తెలుస్తోంది. అలాగే ఇప్పటికే పూర్తయిన కొన్ని ప్రాజెక్టులను జాతికి అంకితం చేసే కార్యక్రమాలు కూడా ఉండే అవకాశముంది. ముఖ్యంగా వీమీూ౹ాష్ట్రుంవ 2ను జాతికి అంకితం చేసే అంశం ఈ పర్యటనలో ప్రధానంగా ఉండొచ్చని సమాచారం. హైదరాబాద్ నగర రవాణా వ్యవస్థను మెరుగుపరిచే ఈ ప్రాజెక్ట్ ప్రజా ప్రయాణానికి కీలకంగా మారనుంది. అలాగే ఎయిమ్స్ బీబీనగర్ ఆస్పత్రిని కూడా జాతికి అంకితం చేసే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. ఈ ఆస్పత్రి తెలంగాణతో పాటు సమీప రాష్ట్రాల ప్రజలకు కూడా వైద్యసేవల్లో పెద్ద మార్పు తీసుకురానుంది. ఇవే కాకుండా రాష్ట్రంలో పలు జాతీయ రహదారుల అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధాని శంకుస్థాపనలు చేయనున్నారని సమాచారం. రవాణా, కనెక్టివిటీ రంగాల్లో ఈ ప్రాజెక్టులు కీలకమని ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి. ఇక మరో అంశంగా మల్లారెడ్డి యూనివర్సిటీ పర్యటన కూడా ప్రధాని షెడ్యూల్‌లో ఉండొచ్చని చర్చ జరుగుతోంది. అయితే ఇది ఇంకా అధికారికంగా ఖరారు కాలేదని తెలుస్తోంది. ప్రధాని మోదీ పర్యటన తెలంగాణ అభివృద్ధి ప్రాజెక్టుల ప్రారంభాలు, రవాణా మౌలిక సదుపాయాల విస్తరణ, ఆరోగ్య రంగంలో కొత్త సదుపాయాలపై కేంద్రీకృతమై ఉండే అవకాశాలు ఉన్నాయి. ప్రధాని అధికారిక షెడ్యూల్ పూర్తిగా ప్రకటించాల్సి ఉంది.

## కవిత తెలంగాణ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు: కిరణ్ కుమార్ రెడ్డి

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

కల్వకుంట్ల కవిత కొత్త పార్టీపై కాంగ్రెస్ భువనగిరి లోక్‌సభ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ రాష్ట్ర సేన పార్టీ పెట్టినందుకు ఆమెకు ధన్యవాదాలు తెలిపారు. అమ్మగా జేబులు చూసి కాదని.. కడుపు చూసి పాలిస్తానని కవిత చెప్పారని ప్రస్తావించారు. ఈరోజు (శనివారం) హైదరాబాద్ వేదికగా కిరణ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ పదేళ్ల అధికారంలో ఉన్నప్పుడు జేబులు చూసి పరిపాలించారని కవిత చెప్పారని అన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో గతంలో టీఆర్ఎస్‌ను ఏర్పాటు చేశారని ప్రస్తావించారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడే కవిత బయటకు వచ్చి పార్టీ పెట్టి ఉంటే ప్రజల్లో మంచి ఆదరణ వచ్చేదని చెప్పుకొచ్చారు.

### కేసీఆర్ హయాంలో దోపిడీ చేశారు..

నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో తెలంగాణను కేసీఆర్ హయాంలో దోపిడీ చేశారని ఎంపీ చామల ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ హయాంలోని పదేళ్లు కవిత ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. పంచుకునే వాటాల్లో తేడాలు వచ్చి ఆమె బయటకు వచ్చారని తెలంగాణ ప్రజలు భావిస్తున్నారని అన్నారు. కవిత ఇప్పుడు బయటకు వచ్చి సీఎం, సీఎం అని నినాదాలు చేయించుకుంటున్నారని విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డిని కర్కోటకుడు, హిట్లర్ అంటే కవితకు మార్కులు పడవని ఆక్షేపించారు. రేవంత్‌రెడ్డి రైతు రుణమాఫీ, ఫ్యూచర్ సిటీ, ఉద్యోగాలు, మూసీ ప్రక్షాళన చేస్తున్నందుకు కర్కోటకుడు అయ్యారా...? అని ఫైర్ అయ్యారు.

### కవిత.. నిర్మాణాత్మక రాజకీయాలు చేస్తే స్వాగతిస్తాం..

కవిత పార్టీ పెట్టుకోవచ్చని, పోరాటం చేయొచ్చని, ప్రజల్లోకి వెళ్లవచ్చని తెలిపారు. తెలంగాణను దోచుకోవడానికే ఆమె సీఎం కావాలని అంటున్నారా..? అని నిలదీశారు. కవిత నిర్మాణాత్మక రాజకీయాలు చేస్తే స్వాగతిస్తామని తెలిపారు. ఆమె తెల్లకాగితం కాదని.. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఎంపీగా, ఎమ్మెల్సీగా ఆమె పని చేశారని ప్రస్తావించారు. తెలంగాణ ప్రజలను కవిత తప్పుదోవ పట్టిస్తున్నారని.. తెలంగాణ ప్రజలు ఆమెను నమ్మరని కిరణ్ కుమార్ రెడ్డి విమర్శించారు.



## ఆర్టీసీ బలోపేతానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది: మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

తెలంగాణ ఆర్టీసీని మరింత బలోపేతం చేయడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ (వీఱఅఱర్‌వతీ్రాశీఅఖ్ఎ్రాతీఖ్ఎష్ట్రుఖ్షఖ్షతీ) వ్యాఖ్యానించారు. రెండు రోజుల పాటు జరిగిన సమ్మె సమయంలోనే కార్మికులతో పలుమార్లు చర్చలు జరిపామని, వారి ప్రధాన డిమాండ్లను పరిష్కరించామని పేర్కొన్నారు. ఈరోజు (శనివారం) ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్‌లు. అధికార ప్రతినిధులు, కాంగ్రెస్ డీసీసీ అధ్యక్షులతో మంత్రి పొన్నం ప్రభాకర్ జూమ్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం కార్మికుల చిరకాల స్వప్నమని, దాన్ని తాము నెరవేర్చామని పేర్కొన్నారు.

### మిగిలిన సమస్యలనూ పరిష్కరిస్తాం..

అలాగే కార్మిక సంఘాల ఎన్నికలు, 11శాతం పీఆర్సీ ప్రకటించడం వంటి అంశాలపై ఆర్టీసీ సిబ్బంది సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈ నిర్ణయాలను చారిత్రాత్మకంగా అభివర్ణిస్తూ కార్మికులు సంబరాలు జరుపుకోవాలని నిర్ణయించారని.. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ కేడర్ కూడా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రుల బృందం సుమారు 15 గంటలపాటు కార్మికులతో చర్చలు జరిపి సమస్యలకు పరిష్కారం చూపామని తెలిపారు. ఇంకా మిగిలిన సమస్యలనూ కూడా దశలవారీగా పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని స్పష్టం చేశారు. కేసీఆర్ హయాంలో ఆర్టీసీ కార్మికులు 55 రోజులపాటు సమ్మె చేసినా, వారి డిమాండ్లు నెరవేర్చలేదని విమర్శించారు.

### మా ప్రభుత్వానికి కార్మికులతో విభేదాలు లేవు..

ఆ సమయంలో 30 మందికి పైగా కార్మికులు ప్రాణాలు కోల్పోయారని మంత్రి పొన్నం ప్రభాకర్ గుర్తు చేశారు. తమ ప్రభుత్వానికి కార్మికులతో విభేదాలు లేవని, వారిని కుటుంబ సభ్యుల్లా భావిస్తున్నామని చెప్పారు. సమ్మె సమయంలో ఆత్మహత్య చేసుకున్న శంకర్ గౌడ్ కుటుంబానికి తమ ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించారు. కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ శవ రాజకీయాలు చేయడం తగదని హితవు పలికారు. సమ్మె సమయంలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు వ్యవహరించిన తీరు సరికాదని అభిప్రాయపడ్డారు. 2013 బాండ్లు, 2017 పీఆర్సీ, డీఏలు, సీసీఎస్, పీఎఫ్ బకాయిల చెల్లింపులు, కొత్త బస్సుల కొనుగోలు, ఉద్యోగాల భర్తీ, కారుణ్య నియామకాలు వంటి అనేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అలాగే సర్వీసు నుంచి తొలగించిన కార్మికులను తిరిగి ఉద్యోగాల్లోకి తీసుకున్నామని ప్రస్తావించారు. ప్రస్తుతం రోజుకు సుమారు 65 లక్షల మంది ప్రయాణికులు ఆర్టీసీ సేవలను వినియోగిస్తున్నారని తెలిపారు. పేదలకు విద్య, వైద్యం, ఉపాధి అవకాశాల కోసం ఆర్టీసీ ఒక లైఫ్ లైన్‌లా పనిచేస్తోందని మంత్రి పొన్న ప్రభాకర్ పేర్కొన్నారు.

## కవితకు రాజకీయ సమాధి కట్టింది బీజేపీనే: ఎంపీ అర్వింద్

హైదరాబాద్,

సామాజిక తెలంగాణ రాలేదు కాబట్టే.. ప్రజలు బీఆర్ఎస్ పార్టీ వారిని, బీజేపీని గెలిపించారని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ తెలిపారు. శనివారం కల్వకుంట్ల కవిత కొత్త పార్టీ పేరు ప్రకటించారు. ఈ సందర్భంగా కవిత పలు వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై ఎంపీ ధర్మపురి అర్వింద్ స్పందించారు. నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. ఇప్పటి వరకు పిట్టల దొరను చూశారని.. ఇప్పుడు పిట్టల దొరసానిని చూస్తారని వ్యంగ్యంగా విమర్శించారు. కవితకు బీజేపీ రాజకీయ సమాధి కట్టిందని గుర్తు చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం బీజేపీ మద్దతు లేకుండా వచ్చిందా? అంటూ కవితను ఆయన సూటిగా ప్రశ్నించారు. ఇండియా-పాకిస్తాన్ విభజన ప్రక్రియలో ఎంతో మంది చనిపోయారని వివరించారు. వీళ్లు ప్రకటించి వెనక్కి తీసుకున్నారు కాబట్టే.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం అనేక మంది చనిపోయారని చెప్పారు. ఇదే విషయంపై బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య లోక్‌సభలో ప్రస్తావించారని పేర్కొన్నారు. తేజస్వి వ్యాఖ్యలను బీఆర్ఎస్ కళ్ళద్దాలతో చూడకండంటూ రాజకీయ పార్టీల నేతలకు ఆయన స్పష్టం చేశారు. అజారుద్దీన్ అదృష్టం బాగుందని.. అందువల్ల ఆయన మంత్రి అయ్యారన్నారు. గవర్నర్ తీసుకున్న నిర్ణయం వల్ల అజారుద్దీన్ ఎమ్మెల్సీ అయ్యారని ఎంపీ అర్వింద్ పేర్కొన్నారు.

## హైదరాబాద్‌లో భారీగా లొంగిపోయిన మావోయిస్టులు..

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

తెలంగాణ పోలీసుల ఎదుట మావోయిస్టుల లొంగుబాటు ప్రక్రియ కొనసాగుతుంది. శుక్రవారం హైదరాబాద్‌లో పోలీస్ ఉన్నతాధికారుల ఎదుట 47 మంది మావోయిస్టులు లొంగిపోయారు. ఈ సందర్భంగా వారి వద్ద ఉన్న 34 ఆయుధాలను పోలీసులకు అప్పగించారు. వారిని తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి మరికాసేపట్లో మీడియా ముందు ప్రవేశపెట్టనున్నారు. లొంగిపోయి మావోయిస్టులంతా ఛత్తీస్‌గఢ్ వాసులేనని పోలీసులు తెలిపారు. గతేడాది డిసెంబర్‌లో 41 మంది మావోయిస్టులు.. డీజీపీ శివధర్ రెడ్డి ఎదుట లొంగిపోయారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో మావోయిస్టు అగ్రనేతలు తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్ జీ, మల్లారాజి రెడ్డి అలియాస్ సంగ్రామ్, బడే చొక్కారావు అలియాస్ దామోదర్, నూనె నరసింహా రెడ్డి అలియాస్ గంగన్న సైతం లొంగిపోయారు. ఈ నెల రెండో వారంలో దాదాపు 30 మంది మావోయిస్టులు డీజీపీ ఎదుట లొంగిపోయిన విషయం విదితమే. తాజాగా మరో 47 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వీరిలో అత్యధికులు ఛత్తీస్‌గఢ్ వాసులే కావడం గమనార్హం. దేశంలో మావోయిస్టులను నిర్మూలించేందుకు కేంద్రంలోని మోదీ సర్కార్ 'ఆపరేషన్ కగార్'ను తెరపైకి తీసుకు వచ్చింది. ఈ ఏడాది మర్చి 31 నాటికి దేశంలో మావోయిస్టులను నిర్మూలించడమే లక్ష్యంగా కేంద్రం వ్యూహాత్మకంగా అడుగులు వేసింది. ఈ నేపథ్యంలో మావోయిస్టుల ప్రభావిత రాష్ట్రం ఛత్తీస్‌గఢ్‌లో భద్రతా బలగాలు నిరంతరం కూంబింగ్ చేపట్టాయి. ఈ క్రమంలో భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య పలు ఎన్‌కౌంటర్లు జరిగాయి. వీటిలో వందలాది మంది మావోయిస్టులు మరణించారు. వేలాది మంది మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. భారీగా మావోయిస్టులను అరెస్ట్ చేశారు. దీంతో మావోయిస్టుల సంఖ్య దేశంలో దాదాపుగా తగ్గిపోయింది.

## శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు మరోసారి బాంబు బెదిరింపు..

హైదరాబాద్: అన్వేషనేత్రం ప్రతినిధి

శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు మరోసారి బాంబు బెదిరింపు ఈ-మెయిల్ వచ్చింది. విమానాశ్రయం టెర్మినల్‌లో బాంబు పెట్టినట్లు అగంతకులు మెయిల్ చేశారు. దీంతో ఎయిర్‌పోర్ట్ మొత్తం ఒక్కసారిగా కలకలం రేగింది. బాంబు బెదిరింపు విషయం తెలిసి ప్రయాణికులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. మరోవైపు సీఐఎస్ఎఫ్ సెక్యూరిటీ వింగ్ వెంటనే తనిఖీలు చేపట్టింది. తనిఖీల అనంతరం ఎటువంటి బాంబు లేదని నిర్ధారించింది. ఎవరో ఆకతాయిలు ఉద్దేశపూర్వకంగా ఈ చర్యకు పాల్పడినట్లు అధికారులు తెలిపారు. దీంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. కాగా, ఇటీవల దేశవ్యాప్తంగా పాఠశాలలు, విమానాశ్రయాలు, న్యాయస్థానాలు వంటి వాటికి తరచుగా ఇలాంటి ఈ-మెయిల్స్, కాల్స్ వస్తున్నాయి.

## కెఏపాల్ పార్టీ పెట్టారు.. కవిత కూడా పెట్టారు : రామచందర్ రావు

హైదరాబాద్: ఈ రోజు ఒకరు కొత్త పార్టీ పెట్టారని..చాలామంది పార్టీలు పెడుతూ ఉంటారని.. కెఏపాల్ కూడా పార్టీ పెట్టారని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు తెలిపారు. కానీ, ఎలాంటి సిద్ధాంతాలతో పార్టీ పెట్టారనేది ముఖ్యమని అన్నారు. మాజీ ఎంఎల్‌సి కవిత కొత్త పార్టీపై రామచందర్ స్పందించారు. ఈ సందర్భంగా రామచందర్ మీడియాతో మాట్లాడుతూ..ఎన్ని పార్టీలు వచ్చినా..ఎన్ని పార్టీలు ఉన్నా బిజెపికి ఇబ్బంది లేదని, ఏ పార్టీ ప్రజల గురించి ఆలోచిస్తుందనేది ప్రజలు ఆలోచించాలని అన్నారు. పార్టీ కార్యకర్తలకు శిక్షణ తరగతుల్లో పార్టీ రోడ్ మ్యాప్ వివరిస్తామని, తెలంగాణలో బిజెపికి మంచి వాతావరణం ఉందని అన్నారు. కార్యకర్తలు సమన్వయం, సిద్ధాంతపరంగా పనిచేయాలని రామచందర్ సూచించారు. తెలంగాణను టిఆర్ఎస్ పార్టీ దోచుకుంటుందని, కొత్తగా పెట్టిన బిడ్డ పేరు కూడా టిఆర్ఎస్ పార్టీనే అని అప్పుడు వాళ్లు, ఇప్పుడు వీళ్లు అందరూ రాష్ట్రాన్ని దోచుకునేవారేనని విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం అవినీతి లేని పరిపాలన అందిస్తోందని తెలియజేశారు. చిత్తశుద్ధితో తెలంగాణ కోసం పోరాడింది బిజెపినే రామచందర్ రావు పేర్కొన్నారు.

# మహిళా బిల్లుపై అసెంబ్లీలో చర్చ

## వ్యతిరేకించిన పార్టీల తీరును ఎండగతాం

## ఎన్‌డిఎ నేతలతో చంద్రబాబు టెలి కాన్ఫరెన్స్

**అమరావతి,**

చట్టసభల్లో మహిళ రిజర్వేషన్ బిల్లుపై ఇండియా కూటమి వైఖరిని ప్రజలకు ముఖ్యంగా మహిళలకు వివరించాలని ఎన్డీయే కూటమిలోని పార్టీల నేతలకు సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. శుక్రవారం అమరావతిలో ఎన్డీయే నేతలు, ఆయా పార్టీలకు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో ఆయన టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. అందులో ఏపీ బీజేపీ చీఫ్ పీవీఎన్ మాధవ్ పాల్గొన్నారు. మహిళ రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకించిన కాంగ్రెస్ పార్టీతోపాటు ఇతర భాగస్వామ్య పక్షాల వైఖరిని ప్రజలకు వివరించాలని సీఎం చంద్రబాబును పీవీఎన్ మాధవ్ కోరారు. అందుకు సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించారు. రాబోయే 10 రోజుల్లో ఏపీ అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. ఈ సమావేశాల వేదికగా 'ఈ అంశం' పై చర్చిద్దామన్నారు. మహిళ రిజర్వేషన్ బిల్లుపై కాంగ్రెస్ మినహా అన్ని పక్షాలు సమర్థించాయని ఆయన గుర్తు చేశారు. మహిళ రిజర్వేషన్ బిల్లును మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకిస్తుందని వివరించారు. 2023లో మహిళా రిజర్వేషన్ బిల్లుపై మోదీ ప్రభుత్వం చట్టం చేసిందన్నారు. ఈ రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమాలు నిర్వహించేందుకు ఒక కమిటీని నియమించినట్లు సీఎం చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఏపీ టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, జనసేన పార్టీ నేత, మంత్రి నాదెండ్ల మనోహర్ ఈ కమిటీలో ఉంటారని పేర్కొన్నారు. ఈ టెలి కాన్ఫరెన్స్‌లో పీవీఎన్ మాధవ్ మాట్లాడుతూ.. ఇప్పటికే నిడదవోలులో నిరసన ర్యాలీ నిర్వహించిన విషయాన్ని పీవీఎన్ మాధవ్ ప్రస్తావించారు. ప్రతి ఎమ్మెల్యే.. తన అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రెస్ మీట్ పెట్టి ఈ అంశాన్ని వివరించాలని నేతలకు సూచించారు. అదే విధంగా త్వరలో ఆ అంశాన్ని ప్రజలకు వివరించేందుకు మూడు ప్రాంతాలు.. విశాఖపట్నం, విజయవాడ, తిరుపతిలో బహిరంగ సభలు ఏర్పాటు చేయాలని ఈ టెలి కాన్ఫరెన్స్‌లో కూటమి నేతలు నిర్ణయించారు.

# ఆస్పత్రిలో మృతదేహంపై ఆభరణాలు చోరీ

**జగిత్యాల**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ క్రిటికల్ కేర్ విభాగంలో దారుణం చోటుచేసుకుంది. గురువారం తెల్లవారు జామున అనారోగ్యంతో ఏల్పుల బాలవ్వ(80) అనే వృద్ధురాలు మృతిచెందగా ఆమె చెవులకు ఉన్న ఆభరణాలు మాయమయ్యాయి. కొడిమ్యాల మండలం నాచుపల్లి గ్రామానికి చెందిన ఏల్పుల బాలవ్వ అనారోగ్యానికి గురి కావడంతో కుటుంబ సభ్యులు జగిత్యాలలోని ప్రభుత్వ ఆసుపత్రిలో బుధవారం అర్ధరాత్రి చేర్పించారు. ఈ క్రమంలో చికిత్స పొందుతూ బాలవ్వ గురువారం తెల్లవారుజామున మృతిచెందింది. ఆ సమయంలో విధుల్లో ఉన్న సెక్యూరిటీ గార్డు మృతదేహాన్ని తరలించేందుకు ఏర్పాట్లు చేసుకో వాలని బంధవులకు సూచించాడు. దీంతో బంధువులు బాలవ్వ మృతికి సంబంధించిన సర్టిఫికెట్లను ఆసుపత్రి సిబ్బంది నుంచి తీసు కొని మృతదేహాన్ని అంబులెన్స్‌లో వారి స్వ గ్రామానికి తరలించారు. ఇంటికి వెళ్లిన తర్వాత చూడగా బాలవ్వ చెవులకు ఉన్న కమ్మలు కనిపించక పోవడంతో వెంటనే ఆమె అల్లుడు జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి సెక్యూరిటీ గార్డును నిలదీశాడు. అతను తనకు సంబంధం లేదని చెప్పాడు. దీంతో బాలవ్వ అల్లుడు శంకర్ జగిత్యాల పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

# కేరళను ఠారెత్తిస్తున్న ఎండలు

## గతంలో ఎప్పూలూ లేనంతగా ఉష్ణోగ్రతలు

## స్వీయ నిర్బంధంతో ఇంట్లోనే ఉండాన్న సిఎం

**తిరువనంతపురం,**

కేరళలో గత రెండు రోజులుగా ఎండలు మండిపోతున్నాయి. ఆ రాష్ట్రంలో అధిక తేమతో కూడిన త్రీవమైన వేడి కనీసం ఏప్రిల్ 27 వరకు కొనసాగే అవకాశం ఉందని వాతావరణ శాఖ డైరెక్టర్ నీతా కె. గోపాల్ వెల్లడించారు. వడదెబ్బకు ఇప్పటికే ఆ రాష్ట్రంలో ఒకరిద్దరు మరణించారు. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి పినరయ్ విజయన్ కోవిడ్-19 తరహాలో ఇప్పుడు సెల్ఫ్ లాక్ డౌన్ అంటే స్వీయ నిర్బంధం పాటించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. తీవ్రమైన ఎండ తగిలే సమయాల్లో నేరుగా సూర్యరశ్మికి గురికాకుండా ఉండేందుకు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల మధ్య అనవసర ప్రయాణాలు, బహిరంగ ప్రదేశాలలో పనులు మానుకోవాలని ఆయన సలహా ఇచ్చారు. అలాగే ఈ సమయంలో బహరింగ ప్రదేశాల్లో సమావేశాలు, క్రీడా కార్యక్రమాలు నిషేధించ నున్నట్లు వెల్లడించారు. వడగాలుల హెచ్చరికల దృష్ట్యా, పాలక్కాడ్, కొల్లాం, త్రిస్సూర్ జిల్లాల్లో పండుగల సమయంలో పగటిపూట జరిగే ఏనుగుల ఊరేగింపులు, బాణాసంచా ప్రదర్శనలను నివారించాలని లేదా వాయిదా వేయాలని ఆయన ఆదేశించారు. అలాగే ప్రయాణికులకు, ప్రజలకు తాగునీటిని అందించడానికి నీటి ట్యాంకులను, నీడ ఉన్న విశ్రాంతి ప్రదేశాలను ఏర్పాటు చేయాలని స్థానిక సంస్థలు, కుటుంబశ్రీ విభాగాలు, స్వచ్ఛంద సంస్థలు, వ్యాపారులకు ఆయన విజ్ఞప్తి చేశారు. అలసట లేదా వడదెబ్బ లక్షణాలు కనిపిస్తే, వెంటనే వైద్య సహాయం తీసుకోవాలని ఆయన సూచించారు. ఎండదెబ్బకు ఎవరైనా ఇబ్బంది పడుతున్నట్లు కనిపిస్తే వెంటనే వారిని నీడ ఉన్న ప్రదేశానికి తరలించి వైద్య సహాయం అందించాలని విజయన్ కోరారు..

# ఆకర్షణలేని ట్రంప్ గోల్డ్ కార్డు పథకం

## నాలుగు నెలల్లో ఒక్కటి మాత్రమే జారీ

## అమెరికా వాణిజ్య శాఖ మంత్రి హౌవార్డ్ లుట్నిక్

**వాషింగ్టన్,**

అమెరికాలో శాశ్వత నివాసం కోరుకునే విదేశీయుల కోసం గతేడాది డిసెంబర్‌లో ట్రంప్ ప్రభుత్వం గోల్డ్ కార్డు స్కీమ్‌ను ప్రారంభించింది. కొత్త స్కీమ్ అమల్లోకి వచ్చి నాలుగు నెలలు కావొస్తున్నా ఇప్పటివరకూ కేవలం ఒక్కరికే గోల్డ్ కార్డు దక్కింది. ఈ విషయాన్ని అమెరికా వాణిజ్య శాఖ మంత్రి హౌవార్డ్ లుట్నిక్ పేర్కొన్నారు. అమెరికా కాంగ్రెస్ (చట్టసభలు) కమిటీకి ఈ వివరాలను గురువారం ఆయన వెల్లడించారు. గోల్డ్ కార్డు కావాలనుకునే విదేశీయులు 1 మిలియన్ డాలర్లు ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంటుంది. ప్రాసెసింగ్ ఫీజు అదనం. అయితే, ఈ స్కీమ్‌కు డిమాండ్ అద్భుతంగా ఉందని మొదట్లో లుట్నిక్ చెప్పుకొచ్చారు. ఏకంగా 1.3 బిలియన్ డాలర్ల విలువైన వాటిని జారీ చేశామని అప్పట్లో అన్నారు. ఇందుకు భిన్నంగా ఆయన కేవలం ఒక్క గోల్డ్ కార్డును మాత్రమే జారీ చేశామని తాజాగా పేర్కొనడం ప్రాధాన్యం సంతరించుకుంది. అయితే, వందల సంఖ్యలో గోల్డ్ కార్డు దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయని లుట్నిక్ కాంగ్రెస్ కమిటీకి చెప్పారు. వీసా కోసం జనాలు క్యూకట్టారని కూడా లుట్నిక్ అన్నారు. అధికారులు ఈ మధ్యనే పూర్తి స్థాయి వ్యవస్థను ఏర్పాటు చేశారని, ఎలాంటి లోపాలు లేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారని కూడా చెప్పారు. ట్రంప్ ప్రభుత్వం ఈ పథకాన్ని అట్టహాసంగా ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ పథకం కింద ఎంపికైన వారికి కేవలం ఐదేళ్లల్లోనే పౌరసత్వానికి దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం లభిస్తుంది.

# అనంతబాబు కోవర్టుగా పోలీస్

## సిఐ రవికుమార్‌ను బదిలీ చేసిన ఏలూరు ఐజి

**కాకినాడ**

వైకాపా ఎమ్మెల్సీ అనంతబాబుకు పోలీసుశాఖ రహస్య సమాచారం అందిస్తున్నారనే ఆరోపణలపై కాకినాడ జిల్లా సర్పవరం పీఎస్ ఇన్‌ఛార్జి సీఐ రవికుమార్‌పై ఉన్నతాధికారులు చర్యలు తీసుకున్నారు. ఆయన్ను విధుల నుంచి తప్పించి.. వీఆర్‌కు పంపిస్తూ ఏలూరు రేంజ్ ఐజీ ఆదేశాలు జారీ చేశారు. దళిత యువకుడు, డ్రైవర్ వీధి సుబ్రహ్మణ్యం హత్య కేసులో అనంతబాబు ప్రధాన నిందితుడిగా ఉన్నారు. పోలీసుల దర్యాప్తునకు సంబంధించిన సమాచారం లీక్ చేశారని సీఐపై ఆరోపణలు వచ్చాయి. ఈ క్రమంలోనే ఉన్నతాధికారులు ఆయనపై చర్యలు తీసుకున్నారు. మరోవైపు.. ఎమ్మెల్సీ అనంతబాబును తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ ఇంద్రపాలెం అంబేడ్కర్ జంక్షన్ వద్ద కూటమి నేతలు ఆందోళన చేపట్టారు. కాకినాడ రూరల్ తెదేపా, జనసేన నేతలు రాస్తారోకో నిర్వహించారు.

# గొడ్డలి పార్టీతో జాగ్రత్త సుమా

## కిల్లర్ పార్టీ నేతలు కొత్త ఎత్తుగడలు

## వారి వ్యూహాలకు తగ్గట్లుగా ఉండాల్సిందే

## ఎంతటి దారుణాలకైనా తెగించేస్తున్నారు

## క్లస్టర్ ఇన్‌చార్జ్‌లతో పార్టీ అధినేత చంద్రబాబు

**అమరావతి,**

వైసిపి రాజకీయ కుట్రలతో అప్రమత్తంగా ఉండాలని టిడిపి శ్రేణులను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హెచ్చరించారు. కిల్లర్ పార్టీతో టీడీపీ నేతలు అందరూ జాగ్రత్తగా ఉండాలని దిశానిర్దేశం చేశారు. కిల్లర్ పార్టీ ఆలోచనా విధానాన్ని ఎప్పటికప్పుడు అధ్యయనం చేసి కౌంటర్ ఇవ్వాలని పిలుపునిచ్చారు.ఈ మేరకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీలో కిల్లర్ పార్టీ దారుణాలకు తెగబడుతోందని.. వారి ఆగడాలు చెల్లనివ్వమని హెచ్చరించారు. జగన్ అండ్ కో రోడ్ల మీదకు వస్తారని, రెచ్చగొడతారని, రప్పా రప్పా అంటారని, ప్రజలను ఇబ్బందులు పెడతారని, చర్యలు తీసుకుంటే రాజకీయ కక్ష అంటారని ఎద్దేవా చేశారు. శుక్రవారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో క్లస్టర్ ఇన్‌చార్జ్‌ల శిక్షణా తరగతులకు ముఖ్యమంత్రి హాజరయ్యారు. శిక్షణా తరగతులకు వచ్చిన క్లస్టర్ ఇన్‌చార్జ్‌లతో కాఫీ కబుర్లు కార్యక్రమం నిర్వహించి.. వారికి పలు కీలక అంశాలపై దిశానిర్దేశర చేశారు. పార్టీ సిద్ధాంతాలు, సంస్థాగత బలోపేతం, ప్రభుత్వ పథకాల వంటి అంశాలపై సీఎం చంద్రబాబు మార్గనిర్దేశర చేశారు. ప్రతి కార్యకర్తను నాయకుడిగా తీర్చిదిద్దుతామని... కేడర్ దాన్ని అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. సమకాలీన రాజకీయాలపై పూర్తిస్థాయి అవగాహన కల్పించాలని సీఎం దిశానిర్దేశర చేశారు. అధికారం కోల్పోయిన తర్వాత కూడా వైసీపీ చేస్తున్న అరాచకాలను వివరించారు. ప్రస్తుత పరిణామాల్లో క్రిమినల్స్‌తో రాజకీయం చేయాల్సిన పరిస్థితి వచ్చిందనే విషయాన్ని నిరంతరం గుర్తుపెట్టుకోవాలని అన్నారు. ఇటీవల జరిగిన పెద్ద దస్తగిరి హత్య, ఎమ్మెల్సీ అనంతబాబు బరితెగింపు వంటి అంశాలను ప్రస్తావించారు. తన జీవితంలో ఎన్నో రాజకీయ పోరాటాలు చేశాను తప్ప... నేరగాళ్లతో ఏనాడూ పోరాడలేదని.. ఇది తనకు కొత్తగా ఉందని తెలిపారు. వైసీపీ సోషల్ సైకోలతో తప్పుడు ప్రచారాలు చేయిస్తున్నారని దుయ్యబట్టారు. వైసీపీ లాంటి పార్టీని తన జీవితంలో ఎప్పుడూ చూడలేదని ఎద్దేవా చేశారు. డ్రైవర్ సుబ్రహ్మణ్యాన్ని గొడ్డలి పార్టీ ఎమ్మెల్సీ హత్య చేశారని.. కోర్టులో సాక్ష్యం చెప్పినవారిని కూడా బెదిరించారని ధ్వజమెత్తారు. గొడ్డలి పార్టీ చేసే అరాచకాలను అనునిత్యం ప్రజలకు కేడర్ వివరిస్తూనే ఉండాలని సీఎం చంద్రబాబు సూచించారు. అవకాశాలను ఉపయోగించుకుని కార్యకర్తలు నాయకులుగా ఎదగాలని పిలుపునిచ్చారు. ప్రజలకు మంచి చేస్తే ప్రజలు నిరంతరం గుర్తుంచుకుంటారని వ్యాఖ్యానించారు. సుదీర్ఘ కాలం అధికారంలో ఉంటేనే అభివృద్ధి సాధ్యమని ఉద్ఘాటించారు. 2019లో వైసీపీ గెలిచాక ఏపీలో అభివృద్ధి జరగలేదని ప్రస్తావించారు. తనను అరెస్టు చేసినా, పార్టీని ఇబ్బంది పెట్టినా కార్యకర్తలను కాపాడుకున్నానని స్పష్టం చేశారు. రాజకీయాలను దాటి సామాన్య ప్రజలను కూడా జగన్ హయాంలో ఇబ్బందులకు గురి చేశారని సీఎం చంద్రబాబు ధ్వజమెత్తారు. 2019-24 మధ్య జరిగిన విధ్వంసాన్ని ప్రజలకు నిత్యం గుర్తు చేయాలని అన్నారు. మనం చేస్తున్న మంచిని ప్రజలకు వివరించడంతోపాటు.. కార్యక్రమాల అమలుకు ప్రభుత్వం పడే కష్టలను ప్రజలకు వివరించాలని సూచించారు. టీడీపీలో కార్యకర్తలే అధినేతలని.. పార్టీ కూడా కార్యకర్తలను అలాగే గౌరవిస్తోందని స్పష్టం చేశారు. అన్యాయం జరిగిందని జగన్ రెడ్డి పరామర్శకు వెళ్తారని... కార్యకర్తలను కార్ల కింద తొక్కించి చంపేస్తారని... కానీ తన కారు కింద పడిపోయిన కార్యకర్తను మాత్రం ఎందుకు పరామర్శించరని ప్రశ్నించారు. కడపలో సొంత పార్టీ కార్యకర్తనే హత్య చేశారని ఆరోపించారు. కడప డిప్యూటీ మేయర్ నిత్యానందరెడ్డి, జగన్ మేనమామ రవీంద్రనాథ్ రెడ్డి కలిసి ప్రభుత్వ భూములను దోపిడీ చేశారని ఆగ్రహించారు. పంపకాల్లో విభేదాలు రావడంతో దస్తగిరి అనే వైసీపీ కార్యకర్తను చంపేశారని సీఎం చంద్రబాబు ఆరోపించారు. వాళ్ల అనుచరులను వాళ్లే చంపుకుని నేరం తమపై నెట్టేస్తున్నారని ధ్వజమెత్తారు. ఎన్నికలయ్యేదాకా మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్యను వాడుకున్నారని... అధికారంలోకి వచ్చాక న్యాయం చేయాలని జగన్ చెల్లెలు వైఎస్ సునీతారెడ్డి అడిగితే సైలెంట్‌గా ఉండమని ఆమెను కూడా బెదిరించారని ఆగ్రహించారు. ఆస్తి విషయంలో తల్లి, చెల్లిపై ఎవరైనా కోర్టుకు వెళ్తారా..? అని మండిపడ్డారు.



# అత్యాచారం, హత్యాచారం కేసు

## రాహుల్ మీనాకు నాలుగు రోజుల పోలీస్ కస్టడీ

**న్యూఢిల్లీ,**

రాజస్థాన్, ఢిల్లీ రాష్ట్రాల్లో అత్యాచారం, హత్యాచారం కేసుల్లో అరెస్టు చేసిన నిందితుడు రాహుల్ మీనాకు నాలుగు రోజుల పాటు పోలీస్ కస్టడీ విధించింది న్యాయస్థానం. ఇద్దరిపై అత్యాచారం చేసి అందులో ఒకరిని హత్య చేసిన కేసుల్లో అతన్ని పోలీసులు గురువారం నాడు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా అతని స్టేట్మెంట్‌ను రికార్డు చేశారు. ఆ సమయంలో పోలీసులకు చుక్కలు చూపించాడు నిందితుడు రాహుల్. విచారణ సమయంలో నిందితుడు తన స్టేట్మెంట్‌ను పలుమార్లు మార్చి చెప్పినట్లు కేసు దర్యాప్తు చేస్తున్న పోలీసులు తెలిపారు. అనంతరం నాలుగు రోజుల కస్టడీ కోరుతూ ఢిల్లీ పోలీసులు నిందితుడిని కోర్టులో ప్రవేశపెట్టారు. విచారణ సందర్భంగా 'నా వల్ల నేరం జరిగింది.. తప్పు జరిగిపోయింది' అంటూ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ దీపికా థాకరన్ ఎదుట రాహుల్ మీనా నేరం ఒప్పుకున్నాడు. విచారణ అనంతరం నిందితుడిని నాలుగు రోజుల పాటు పోలీస్ కస్టడీకి న్యాయస్థానం అప్పగించింది. రాజస్థాన్‌లోని అల్వార్‌లో మంగళవారం రాత్రి తన స్నేహితుడి భార్యపై నిందితుడు రాహుల్ మీనా అత్యాచారం చేశాడు. ఆమె భర్త ఇంట్లో లేని సమయంలో లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఆ తర్వాత ఓ వ్యాన్‌ను రూ.6 వేల కిరాయికి మాట్లాడుకుని ఢిల్లీకి బయలుదేరాడు. అక్కడికి చేరిన తర్వాత నగదు చెల్లించకుండానే పారిపోయాడు. గతంలో కైలాష్ హిల్స్ ప్రాంతంలో తాను పని చేసిన ఇంటి వద్దకు చేరుకున్నాడు. యజమాని, అతని భార్య జిమ్‌కి వెళ్లడంతో ఉదయం 6:30 గంటలకు ఇంట్లోకి ప్రవేశించాడు. ఒంటరిగా ఉన్న యజమాని కుమార్తెపై అత్యాచారానికి పాల్పడ్డాడు. మొబైల్ ఛార్జర్ వైర్‌తో ఆమె గొంతు నులిమి హత్య చేశాడు. అనంతరం విలువైన వస్తువులు దోచుకుని పరారయ్యాడు. సీసీటీవీ దృశ్యాల ఆధారంగా నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. గతంలో అక్కడ పని చేసిన సమయంలో నగదు విషయంలో అవకతవకలకు పాల్పడడంతో అతన్ని పని నుంచి తీసేశారు యజమాని. దాన్ని మనసులో పెట్టుకుని ఈ దారుణానికి ఒడికట్టాడు. రెండు రోజుల వ్యవధిలో ఇద్దరిపై అత్యాచారం చేసి అందులో ఒకరిని హత్య చేయడం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. పోలీసుల కస్టడీలో నిందితుడు ఇంకా ఎలాంటి విషయాలు వెల్లడిస్తాడో వేచి చూడాల్సిందే.

# రాజమండ్రి కోర్టు వద్ద ఉత్కంఠ

## ఎమ్మెల్సీ అనంతబాబు అరెస్ట్

## కాకినాడ సర్పవరం పోలీస్ స్టేషన్‌కు తరలింపు

**రాజమండ్రి,**

డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య కేసులో వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబును రాజమహేంద్రవరం కోర్టు ప్రాంగణంలో పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. ఆయనను అరెస్టు చేయడం ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఈ కేసు మొదటి నుంచీ వివాదాస్పదంగానే కొనసాగుతోంది. తాజాగా బెయిల్ రద్దు పిటిషన్‌పై విచారణకు అనంతబాబు, ఆయన భార్య లక్ష్మీదుర్గ కోర్టుకు హాజరయ్యారు. ముఖ్యంగా కోర్టు నుంచి బయటకు వచ్చిన వెంటనే పోలీసులు అనంతబాబును అదుపులోకి తీసుకోవడం తీవ్ర చర్చకు దారి తీసింది. డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య కేసులో ఇప్పటికే అనంతబాబు బెయిల్‌పై ఉన్న విషయం తెలిసిందే. అయితే, ఇటీవల ఆయన సాక్షులను బెదిరిస్తున్నారని ఆరోపణలు రావడంతో కోర్టులో బెయిల్ రద్దు పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ విచారణ సందర్భంగా పరిస్థితులు ఉద్రిక్తంగా మారాయి. ఆయనను అరెస్ట్ చేసే సమయంలో కోర్టు సముదాయం చుట్టూ పోలీసులు భారీగా మోహరించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకున్నారు. అరెస్టు అనంతరం అనంతబాబును కాకినాడలోని సర్పవరం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అక్కడ ఆయనపై తదుపరి విచారణ కొనసాగనుంది. ఈరోజు సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో అనంతబాబును స్టేషన్‌కు తీసుకెళ్లనున్నారు. అక్కడ ఆయనను విచారించి తదుపరి న్యాయ ప్రక్రియలు చేపట్టనున్నారు. ఈ కేసులో సాక్షులు భయపడేలా చేయడం లేదా కేసు నుంచి వెనక్కు తగ్గించేలా ఒత్తిడి తేవడం వంటి చర్యలు న్యాయపరంగా తీవ్రంగా ఉన్నాయి. అందుకే ఈ ఆరోపణలు నిజమని తేలితే, అనంతబాబుపై కేసు మరింత బలపడే అవకాశం ఉంది. ప్రస్తుతం అనంతబాబు అరెస్టుతో కేసు మరో మలుపు తిరిగినట్లు స్పష్టంగా కనిపిస్తోంది. బెయిల్ రద్దు పిటిషన్‌పై కోర్టు తీసుకునే నిర్ణయం, సాక్షుల వాంగ్మూలాలు, పోలీసుల దర్యాప్తు కలిసి ఈ కేసు తుది తీర్పును నిర్ణయించనున్నాయి. ఈ కేసు ప్రాధాన్యాన్ని దృష్టిలో ఉంచుకుని పోలీసులు మరింత జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారు. ఈ కేసులో తదుపరి పరిణామాలు ఎలా ఉంటాయో, కోర్టు ఎలాంటి తీర్పు ఇస్తుందనే విషయం ఉత్కంఠగా మారింది.

# 2029 నుంచే మహిళా బిల్లు

## అమలుకు ప్రధాని మోడీ చర్యలు

## అడ్డుకున్న విపక్షాలను మహిళలు నిలదీయాలి

## కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ

**విజయవాడ,**

మహిళలకు 33 శాతం రిజర్వేషన్‌ను 2029 ఎన్నికల నుంచే అమలు చేసేలా ఎన్డీఏ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ తెలిపారు. 25 ఏళ్లుగా ఈ బిల్లును అడ్డుకున్న విపక్షాలు మరోసారి ఆటంకపరుస్తున్నాయని మండిపడ్డారు. ఈ మేరకు మహిళా రిజర్వేషన్ బిల్లుపై కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రధానిగా నరేంద్ర మోదీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కార్యక్రమాల్లో 'నారీ శక్తి వందన్ అధినియం' ఒకటని అన్నారు. విజయవాడలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. మహిళలకు చట్టసభల్లో సముచిత ప్రాతినిధ్యం కల్పించాలనే ఉద్దేశంతో ఈ చట్టాన్ని ముందుకు తీసుకొచ్చామని చెప్పారు. మూడు దశాబ్దాలుగా మహిళా రిజర్వేషన్ ఉండాలని అంటూనే.. 2014కి ముందు ఉన్న ప్రభుత్వాలు దీనిని అమలు చేయకుండా సాకులు చెప్పాయని విమర్శించారు. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాలతో చర్చించి, అత్యధిక మెజారిటీతో మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిందన్నారు. మహిళలు పార్లమెంట్‌కు విచ్చేసి గ్యాలరీలో కూర్చుని ఎదురు చూశారని తెలిపారు. 84 ఓట్ల తేడాతో బిల్లును కాంగ్రెస్ పార్టీ దాని మిత్రపక్షాలు, ఇతర ప్రతిపక్ష పార్టీలు కలిసి ఓడించాయని ఆరోపించారు. పెద్ద ఎత్తున మహిళా సాధికారత సాధించాలనే ఉద్దేశంతో బిల్లును ప్రవేశపెట్టామని.. బిల్లును వ్యతిరేకించిన పార్టీల వైఖరిని ఎండగట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. 25 ఏళ్లుగా 33 శాతం పదవులను మహిళలకు కేటాయించిన పార్టీ బీజేపీ అని చెప్పుకొచ్చారు. దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని కొన్ని పార్టీలు ప్రచారం చేసి బిల్లును తాత్కాలికంగా ఓడించాయని కేంద్ర మంత్రి విమర్శించారు. రాబోయే రోజుల్లో ప్రధాని మోదీ నాయకత్వం లో ఎన్డీయే ప్రభుత్వం ఈ బిల్లును ముందుకు తీసుకెళ్తుందని స్పష్టం చేశారు. లోక్‌సభ స్థానాల పెంపుతో దక్షిణాది రాష్ట్రాల వాటా పెరుగుతుందని తెలిపారు. పార్లమెంట్‌లో కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఇదే విషయాన్ని వెల్లడించినప్పటికీ ప్రతిపక్షాలు అబద్ధాలు ప్రచారం చేస్తున్నాయని విమర్శించారు. మహిళల్లో రాజకీయ చైతన్యం రావాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ నిర్ణయాల్లో మహిళలు భాగస్వామ్యం కావాలని ఆయన అభిప్రాయపడ్డారు. కొన్ని పార్టీలలో కుటుంబ సభ్యులకే ప్రాధాన్యం ఇస్తూ.. సాధారణ మహిళలకు అవకాశాలు ఇవ్వడంలేదని ఆరోపించారు. 2029 ఎన్నికల్లోనే మహిళా రిజర్వేషన్ బిల్లు అమలు జరిగేలా ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో అందరం కలిసి నడుద్దామని భూపతిరాజు శ్రీనివాస వర్మ పిలుపునిచ్చారు. కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు ఇటీవల మహిళా బిల్లును అడ్డుకున్నాయని, కానీ.. మహిళా హక్కులను అవి కాలరాయలేవని శ్రీనివాసవర్మ అన్నారు. దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగు తుందంటూ విపక్షాలు ఇటీవల పార్లమెంటులో మహిళా బిల్లును అడ్డుకోవడాన్ని ఖండించారు. రానున్న రోజుల్లో ప్రధాని మోదీ హయాంలోనే మరోసారి బిల్లును ప్రవేశపెట్టి మహిళలకు న్యాయం జరిగేలా చూస్తామన్నారు. 2029 ఎన్నికల్లోనే మహిళా రిజర్వేషన్ అమలు చేయాలనే సదుద్దేశంతో ఇటీవల బిల్లు ప్రవేశపెట్టాం. కానీ.. పాలనలో మహిళల భాగస్వామ్యాన్ని ప్రతిపక్షాలు కుట్రపూరితంగా వ్యతిరేకించాయి. ఈ పార్టీల నిజ స్వరూపాన్ని ప్రజలకు తెలియజెప్పేలా.. ముఖ్యంగా మహిళా లోకానికి తెలిసేలా దేశవ్యాప్తంగా జన ఆక్రోశ ర్యాలీలు, సభలు నిర్వహించనున్నాం. మహిళా రిజర్వేషన్ విషయంలో ఎన్డీయే కూటమికి చిత్తశుద్ధి ఉందని తెలిపారు.



RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక

**సంపాదకీయం...**

# ప్రభంజనాల నుంచి ప్రయోగాల వరకు..



ప్రాంతీయ పార్టీల ఉత్థాన పతనాలు! చిన్న పార్టీల పెద్ద ఆశలు.. కానీ నిలకడలో వెనుకబాటు కనిపిస్తుంది. ఒక్క ఎన్నికే నిర్ణయంగా గెలిస్తే గద్దె... లేకపోతే గల్లంతు! అనే పరిస్థితి కూడా ఉంది. మెజారిటీ పార్టీలు మనుగడ కోసం పెద్ద పార్టీల్లో కలిసిపోతున్నాయి. సిద్ధాంతం కంటే వ్యక్తుల చుట్టూ రాజకీయాలు తిరగడం వల్ల నేత వెనుకబడితే పార్టీ కనుమరుగవుతోంది. క్షేత్రస్థాయిలో బలమైన కేడర్ లేకపోవడం, కేవలం ఎన్నికల ముందే హడావుడి చేయడం కూడా పలు సందర్భాలలో కనిపించింది. ఈ నేపథ్యంలో ఏప్రిల్ 25న కవిత ప్రకటించబోయే కొత్త పార్టీ ఏ నినాదంతో వస్తుంది? అది ప్రజల ఆశలను ప్రతిబింబిస్తుందా లేక కేవలం రాజకీయ రక్షణ వేదికగా మారుతుందా? అన్నది కాలమే నిర్ణయించాలి. తెలుగు రాజకీయ చరిత్రను గమనిస్తే.. 'ప్రజల నమ్మకమే పార్టీకి ప్రాణం.. అది కోల్పోతే ఎంతటి వారైనా చరిత్ర పుటల్లో పేర్లుగా మిగలడం అనివార్యం.' ఉత్పత్తులు తెలుగు రాష్ట్రాల రాజకీయ ముఖచిత్రం ఎప్పుడూ ఆసక్తికరమే. సిద్ధాంతాల కంటే సంచలనాలకే ఇక్కడ పెద్దపీట. పవర్‌కోసం పుట్టి.. విలీనాల్లో ముగిసిన పార్టీల కథలు తెలుసుకోవాల్సిందే. తాజాగా జాగృతి నేత, ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత ఏప్రిల్ 25న మేడ్చల్ వేదికగా కొత్త రాజకీయ పార్టీని ప్రకటించబోతున్నారనే వార్తలతో తెలుగు రాష్ట్రాల్లో మరోసారి 'ప్రాంతీయ పార్టీల' ప్రస్థానంపై చర్చ మొదలైంది. ఉమ్మడి ఎపినుంచి నేటి విభజిత రాష్ట్రాల వరకు తెలుగు రాజకీయ చరిత్రలో ఎన్నో పార్టీలు పుట్టాయి, కొన్ని చరిత్ర సృష్టించాయి, మరికొన్ని కాలగర్భంలో కలిసిపోయాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి గమనిస్తే ఆత్మగౌరవ నినాదంతో ఆవిర్భవించిన తెలుగుదేశం పార్టీ గురించి చెప్పాలి. తెలుగు రాజకీయాల్లో ప్రాంతీయ పార్టీ అంటే గుర్తొచ్చే మొదటి పేరు తెలుగుదేశం. 1982లో నందమూరి తారకరామారావు స్థాపించిన ఈ పార్టీ కేవలం 9 నెలల్లోనే అధికారాన్ని చేజిక్కించుకుని రికార్డు సృష్టించింది. ఢిల్లీ పెత్తనానికి వ్యతిరేకంగా 'తెలుగువారి ఆత్మగౌరవం' నినాదంతో పుట్టిన ఈ పార్టీ, నాలుగు దశాబ్దాల తర్వాత కూడా నేడు ఆంధ్రప్రదేశ్‌లో అధికార పీఠంపై ఉండి తన ఉనికిని చాటుకుంటోంది. మరోవైపు, రైతు నాయకుడు ఆచార్య ఎన్.జి. రంగా స్థాపించిన కషికార్ లోక్ పార్టీ, రాజగోపాలాచారి స్థాపించిన స్వతంత్ర పార్టీ ఒకప్పుడు ఉమ్మడి ఎపిలో బలమైన ముద్రవేసినప్పటికీ, కాలక్రమేణా పెద్ద పార్టీల్లో విలీనమై అంతర్ధానమయ్యాయి. 1969లో మర్రి చెన్నారెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రజా సమితి 1971 లోక్‌సభ ఎన్నికల్లో 14 స్థానాలకు గాను 10 గెలిచి ప్రభంజనం సృష్టించినా, చివరకు కాంగ్రెస్‌లో విలీనమై ఒక అధ్యాయాన్ని ముగించింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2008 ఆగస్టు 26న తిరుపతిలో మెగాస్టార్ చిరంజీవి స్థాపించిన ప్రజారాజ్యం 18% ఓట్లు సాధించినా రెండేళ్లకే కాంగ్రెస్‌లో విలీనమైంది. మాజీ సిఎం కిరణ్ కుమార్‌రెడ్డి స్థాపించిన జై సమైక్యాంధ్ర, వి.వి. లక్ష్మీనారాయణ స్థాపించిన జై భారత్ నేషనల్ పార్టీ వంటివి ఓటర్లను ఆకట్టుకోవడంలో వెనుకబడ్డాయి. రాష్ట్రవిభజనను వ్యతిరేకిస్తూ అప్పటి ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్‌రెడ్డి 2014లో జై సమైక్యాంధ్ర పార్టీ పార్టీని స్థాపించారు. ఆ ఎన్నికల్లో ఈ పార్టీ ఒక్క సీటు కూడా గెలవలేకపోయింది. మెజారిటీ అభ్యర్థులు డిపాజిట్లు కోల్పోయారు. మరిన్ని కనుగొనండి ఆంధ్రప్రదేశ్ వార్తలు జీవనశైలి ఉత్పత్తులు జ్యోతిష్య సేవలు ఆన్‌లైన్ ూశ్రీంశీ =ఖుస – క్రీమీలేయర్‌పై సుప్రీం తీర్పు శిరోధార్యం ూసజవతీఅంవఎవత్ ఎన్నికల తర్వాత కిరణ్ కుమార్‌రెడ్డి తిరిగి కాంగ్రెస్‌లో చేరడంతో పార్టీ దెబ్బతిన్నది. తర్వాత ఆయన బిజెపిలో చేరిపోయారు. ఎన్‌టిఆర్ మరణానంతరం లక్ష్మీపార్వతి స్థాపించిన ఎన్‌టిఆర్ టిడిపి, నందమూరి హరికృష్ణ స్థాపించిన అన్నా టిడిపి కూడా వారసత్వ పోరులో నిలబడలేకపోయాయి. ఐఎఎస్ అధికారి జయప్రకాశ్ నారాయణ 2006లో రాజకీయ సంస్కరణల కోసం స్థాపించిన లోక్ సత్తా పార్టీ కూకట్‌పల్లి నుంచి ఒక సీటు గెలిచినప్పటికీ, కాలక్రమేణా ఎన్నికల రాజకీయాలకు దూరమైంది. ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటికీ వివిధ ప్రజాసంబంధ అంశాలపై ఆ పార్టీ అధ్యక్షుడు భీశెట్టి బాబ్జీ పోరాటాలు సాగిస్తున్నారు. ఇక సంచలనాల కె.ఎ.పాల్ 2008లో రాజకీయాల్లోకి ప్రవేశిస్తూ ప్రజాశాంతి పేరిట ప్రాంతీయ పార్టీని స్థాపించారు. 2009లోనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కొన్ని స్థానాల్లో పోటీ చేసినా చెప్పుకోదగ్గ ఓట్లు సాధించలేకపోయింది. ఫ్యాక్టరీల్లో భగ్గుమంటున్న 'భద్రత' తర్వాత 2019 లో ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో ఈ పార్టీ అభ్యర్థులను నిలబెట్టింది. పాల్ స్వయంగా నరసాపురం లోక్‌సభ స్థానం నుండి పోటీ చేసి కేవలం 3,046 ఓట్లు (0.3%) మాత్రమే సాధించారు. 2024లో విశాఖపట్నం లోక్‌సభ స్థానం నుండి పోటీ చేసినప్పటికీ, కేవలం 7,529 ఓట్లు మాత్రమే పొంది ఓటమి పాలయ్యారు. ఈ పార్టీకి ఎన్నికల సంఘం గుర్తింపు ఉన్నప్పటికీ, క్షేత్రస్థాయిలో రాజకీయ ప్రభావం చాలా తక్కువనే చెప్పాలి. తెలంగాణ సాధన సమితి పేరిట ఆలే నరేంద్ర స్థాపించిన ఈ పార్టీ తర్వాత టిఆర్‌ఎస్ (ప్రస్తుతం బిఆర్‌ఎస్)లో విలీనమైంది. అలాగే తల్లి తెలంగాణ పార్టీ పేరిట ప్రస్తుత కాంగ్రెస్ ఎంఎల్‌సి, నటి విజయశాంతి స్థాపించిన ఈ పార్టీ కూడా తర్వాత టిఆర్‌ఎస్‌లో విలీనమైపోయింది. అయితే ఈ రెండు పార్టీలను తమ పార్టీలో చేర్చుకునేంతవరకు ఆదరించిన కెసిఆర్ తర్వాత నరేంద్ర, విజయశాంతికి మొండిచేయి చూపడమేగాక వారు పార్టీ నుంచి వెళ్లిపోయేలా వ్యవహరించారన్న విషయం ప్రచారంలో ఉంది.


# ఆరోగ్య బీమా సంస్థలపై పాలసీదారుల ఆగ్రహం

**న్యూఢిల్లీ :**

అనారోగ్యం పాలయినప్పుడు అత్యవసర సమయంలో వైద్య బీమా ఉంటే ఎంతో ధీమాగా ఉంటుందని పాలసీలు కొనుగోలు చేసిన వారికి అంతిమంగా నిరాశనే ఎదురవుతోంది. హాస్పిటల్‌లో చేరిన తర్వాత అడ్డగోలు షరతులు పెట్టి.. బీమా వర్తింపునకు సంబంధిత సంస్థలు మోకాలడ్డు వేస్తోన్నాయని రిపోర్టులు వస్తోన్నాయి. వైద్య బీమా కంపెనీలపై ఫిర్యాదులు దాదాపు రెట్టింపు కావడమే ఇందుకు నిదర్శనం. ఈ ఏడాది జూన్‌తో ముగిసిన రెండవ త్రైమాసికంలో బీమా ఉత్పత్తులపై ఫిర్యాదులు 45 శాతం పెరిగాయని.. ఇందులో ఎక్కువగా ఆరోగ్య బీమా పాలసీలపైనే ఉన్నాయని 'ఇన్సూరెన్స్ సమాధాన్' తన 2025 రిపోర్ట్‌లో వెల్లడించింది. బీమా రంగంలోని తీరుతెన్నులను విశ్లేషిస్తూ ఆ సంస్థ ఓ నివేదికను విడుదల చేసింది. ఆ వివరాలు.. ఫిర్యాదులు దాఖలు చేయడంలో 31 నుండి 40 సంవత్సరాల వయస్సు గల పాలసీదారులు అత్యంత చురుకుగా ఉన్నారు. దేశంలోఉత్తరప్రదేశ్‌లో అత్యధికంగా 16 శాతం ఫిర్యాదులు చోటు చేసుకున్నాయి. పాలసీదారులకు తప్పుగా విక్రయించడం, క్లెయిమ్ వివాదాలు ఎక్కువగా చోటు చేసుకుంటున్నాయి. ఈ ఏడాది మార్చితో ముగిసిన మొదటి త్రైమాసికంలో 684 ఫిర్యాదులు నమోదు కాగా, రెండవ త్రైమాసికంలో 974 ఫిర్యాదులు నమోదయ్యాయి. ఇది 45 శాతం పెరుగుదల. వివాదాస్పద క్లెయిమ్‌ల విలువ రూ.83.5 కోట్ల నుండి రూ.119.5 కోట్లకు పెరిగింది. ఇది 43 శాతం కంటే ఎక్కువ పెరగడం ఆందోళనకరం.

## తప్పుగా విక్రయించడం..

తప్పు దారి పట్టించే బీమా ఉత్పత్తుల విక్రయాలపై ఫిర్యాదులు 11.2 శాతం పెరిగాయి. ఇందులో ఆరోగ్య బీమా ఫిర్యాదులు 68 శాతం పెరగ్గా.. జీవన బీమాపై 25.5 శాతం, సాధారణ బీమాపై 6.9 శాతం చొప్పున ఫిర్యాదులు పెరిగాయి. ఎండోమెంట్ పాలసీలు అత్యంత తప్పుగా విక్రయించిన వాటిలో ఎక్కువగా ఉన్నాయి. ఇవి పాలసీదారులను జరిమానాలు, తక్కువ రాబడి, మూలధన క్షీణతకు గురిచేస్తున్నాయని పాలసీదారులు ఫిర్యాదు చేశారు. పాలసీదారులు, ముఖ్యంగా యువ తరాలు, తమ హక్కుల కోసం నిలబడుతున్నారని ఇన్సూరెన్స్ సమాధాన్ సహవ్యవస్థాపకురాలు, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ శిల్పా అరోరా తెలిపారు. ఏజెంట్లపై అధిక కమిషన్లు, విక్రయ ఒత్తిడి కారణంగా తప్పుదారి పట్టించే విక్రయ ఫిర్యాదులు పెరుగుతున్నాయన్నారు.



# సెల్ఫ్ డ్రైవింగ్ ఆటో

## స్వయంగతి పేరిట ప్రవేశపెట్టిన ఒమెగా సీకి మొబిలిటీ

**న్యూఢిల్లీ :**

సెల్ఫ్ డ్రైవింగ్‌తో ఎలక్ట్రిక్ ఆటో వచ్చేసింది. దీనిని డ్రైవ్ చేయడానికి ఇక డ్రైవర్లు అవసరం లేదు. ఎలక్ట్రిక్ త్రీ-వీలర్ తయారీ సంస్థ ఒమెగా సీకి మొబిలిటీ దేశంలో తొలి సెల్ఫ్-డ్రైవింగ్ ఆటోను పరిచయం చేసింది. 'స్వయంగతి' పేరిట ఈ ఆటోను లాంఛనంగా ప్రవేశపెట్టింది. ఈ కొత్త మోడల్ ప్యాసింజర్ వెర్షన్ ధర రూ.4 లక్షల (ఎక్స్ షోరూమ్) నుంచి ప్రారంభం కాగా.. కార్గో వెర్షన్ రూ.4.15 లక్షలకు (ఎక్స్ షోరూమ్) లభించనుంది. ముందస్తు బుకింగ్స్ ప్రారంభమయ్యాయని, డెలివరీలు త్వరలో మొదలవుతాయని కంపెనీ ప్రకటించింది. స్వయంగతి ఆటో.. 10.3 కెడబ్ల్యుహెచ్ బ్యాటరీతో వస్తుంది. ఫుల్ ఛార్జ్ చేస్తే గరిష్టంగా 120 కిలోమీటర్ల వరకు ప్రయాణించొచ్చు. అయితే ఈ వాహనానికి అవసరమైన ఛార్జింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌పై కంపెనీ ఇంకా వివరాలు వెల్లడించలేదు.

ఇందులో కంపెనీ ఇవి ప్లాట్‌ఫాంతో పాటు ఎఐ ఆధారిత అటానమీ సిస్టమ్ ఉంది. లైడార్ టెక్నాలజీ, జిపిఎస్, 6 కిలోమీటర్ల దూరం వరకు అడ్డంకులను గుర్తించే సెన్సర్లు, మల్టీ సెన్సర్ నావిగేషన్, రిమోట్ సేఫ్టీ ఫీచర్లు ఉన్నాయి. డ్రైవర్ లేకుండానే ముందుగానే మ్యాప్ చేసిన మార్గంలో ప్రయాణించగలదు. మొదటి దశ పరీక్షలు విజయవంతం కాగా.. రెండో దశ పరీక్షలు త్వరలో నిర్వహిస్తామని సంస్థ చెప్పింది. ఇందులో భాగంగా వివిధ ప్రాంతాల్లో నియంత్రిత కమర్షియల్ ఆపరేషన్లు ప్రారంభం కానున్నాయి. విమానాశ్రయాలు, టెక్ పార్కులు, గేటెడ్ కమ్యూనిటీలు, పారిశ్రామిక ప్రాంతాలు, స్మార్ట్ సిటీల్లో స్వయంగతి ఆటోలను ప్రవేశపెట్టే యోచనలో కంపెనీ ఉంది. రాబోయే రెండేళ్లలో 1,500 సెల్ఫ్ డ్రైవింగ్ త్రీ-వీలర్లను ఉత్పత్తి చేయాలని ఒమెగా సీకి ప్రణాళికలు వేసింది. భారత రవాణా రంగంలో స్వయంగతి ఆవిష్కరణ కీలకమైందని కంపెనీ వ్యవస్థాపకుడు, ఛైర్మన్ ఉదరు నారాంగ్ తెలిపారు. 'ఎఐ, లైడార్, ఆటానమస్ నావిగేషన్ వంటి అత్యాధునిక టెక్నాలజీని భారత్‌లోనే అభివృద్ధి చేసి, అందరికీ అందుబాటులో ఉండే ధరలో తీసుకొచ్చాం' అని తెలిపారు.




RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక

**బిజినెస్..**

# భారత్ వృద్ధిరేటు అంచనాలు తగ్గింపు

**న్యూఢిల్లీ :**

భారత్ వృద్ధిరేటు అంచనాలను ఆసియా అభివృద్ధి బ్యాంక్ (ఎడిబి) తగ్గించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భారత్ వృద్ధిరేటు 6.5 శాతంగా ఉండొచ్చని ఆసియాన్ డెవలప్‌మెంట్ ఔట్‌లుక్ నివేదిక వెల్లడించింది. ఈ యేడాది ప్రథమార్థంలో 7.8 శాతం వృద్ధిరేటు నమోదు చేసినా.. ద్వితీయార్థంలో అదికాస్త తగ్గే అవకాశం ఉందని అంచనా వేసింది.మెరుగైన వినియోగం, ప్రభుత్వ వ్యయం కారణంగా 2025–26 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో జిడిపి వృద్ధిరేటు 7.8 శాతంగా నమోదైంది. అయితే అమెరికా ప్రభుత్వం విధించిన సుంకాల ప్రభావం ఎగుమతులపైనా పడుతుందని, అందువల్లే ఈ ఆర్థిక సంవత్సరం రెండోభాగంతో పాటు వచ్చే ఏడాదిలోనూ వృద్ధి రేటు తగ్గనుంది. అయితే స్థిరమైన దేశీయ డిమాండ్, సేవారంగ ఎగుమతులు సుంకాల ప్రభావాన్ని కాస్త తగ్గించొచ్చని నివేదికలో పేర్కొంది. ఇతర దేశాలకు ఎగుమతులు పెరగడం, జిడిపిలో వాటి వాటా తక్కువగా ఉండటం కలిసొస్తుందని తెలిపింది. ఇక, బడ్జెట్ అంచనాల ప్రకారం ద్రవ్యలోటు 4.4 శాతం. అయితే అప్పుడు జిఎస్‌టి కోతలను అందులో ఎక్కడా ప్రస్తావించలేదు. ఈ కోతలతో పన్ను ఆదాయం కొంతమేర తగ్గి, ద్రవ్యలోటు పెరిగేందుకు కారణమవుతుందని ఈ నివేదిక అంచనా వేసింది.



# పేదలకు అండగా పోరాడిన నేత ఏలూరి

### కార్యకర్తలను వెన్నంటే నిలిచిన ధీశాలి

### గాంధీనగర్ ఏలూరి వర్ధంతి సభ



కారేపల్లి : అణచివేతకు గురవుతున్న పేదలకు అండగా ఉండి పోరాడిన నేత అమరజీవి ఏలూరి లక్ష్మీనారాయణ అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మెరుగుసత్యనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు కొండెబోయిన నాగేశ్వరరావు లు అన్నారు. ఏలూరి లక్ష్మీనారాయణ స్వగ్రామం కారేపల్లి మండలం గాంధీనగర్‌లో శనివారం ఆయన 34వ వర్ధంతిని నిర్వహించారు. ఏలూరి స్తూపానికి నాయకులు పూలమాలలు నివాళ్లు అర్పించారు. పార్టీ పతాకాన్ని సీనియర్ నాయకులు కేసగాని రాశీమ్మూర్తి ఎగరవేశారు. ఈసందర్భంగా మండల కమిటీ సభ్యులు కేసగాని ఉపేందర్ అధ్యక్షతన జరిగిన సభలో నాయకులు మాట్లాడుతూ పార్టీ అప్పగించిన పనిని తూచతప్పకుండా ఆచరిస్తూ శత్రువుల దాడుల నుండి కార్యకర్తలను కాపాడుతూ వారి వెన్నంటే నిలిచిన ధీశాలి ఏలూరి అని కొనియాడారు. ప్రజలను చైతన్యం చేయటంలో ఏలూరి మించిన వారు లేరని అందుకే వ్యవసాయ కార్మిక సంఘానికి అఖిలభారత నాయకుడిగా గుర్తింపు పొందారన్నారు. బీజేపీ ఏలుబడిలో ప్రపంచ వ్యాప్తంగా భారతదేశ ప్రతిష్ట మసకబారుతుందన్నారు. స్వతంత్ర విధానం పక్కనపెట్టి అమెరికా తొత్తుగా నిలుస్తుందన్నారు. అధికార పీఠం నిలుపుకోవటానికి కుల,మత, ప్రాంతీయ విభేదాలను సృష్టించటం తప్ప ప్రజలకు, దేశానికి చేసింది ఏమి లేదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేక పవనాలు వీస్తున్నాయన్నారు. చేసిన హామీలు అమలు చేయటంలో వైఫల్యం చెందిందన్నారు. అరకొరగా రుణమాఫీ, రైతు భరోసా, అత్మీయ భరోసా అమలు, గ్యాస్ సబ్సీడీ, పంట కొనుగోలు కేంద్రాల తెరవటంలో వైఫల్యం కనిపిస్తుందన్నారు. కొత్తవాగ్ధానాలు ప్రజల ముందుకు తెచ్చి మభ్యపుచ్చాలని చూస్తున్నారన్నారని విమర్శించారు. పేదలకు అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించటమే ఏలూరికి మనమిచ్చే నివాళ్లు అని అన్నారు. 26వ తేదిన ఖమ్మంలో ఏలూరి జీవిత చరిత్ర పుస్తకావిష్కరణ జరుగుతుందని దానిని జయప్రదం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కే.నరేంద్ర, వైరా డివిజన్ కమిటీ సభ్యులు బానోత్ బన్సీలాల్,కొండబోయిన ఉమావతి, మండల నాయకులు కరపటి సీతారాములు, రేగళ్ల మంగయ్య, ఎండి ఇస్మాయిల్, దాసరి మల్లయ్య, అజ్మీర శోభన్, కల్తీ రామచంద్రు, పండగ కొండయ్య, పోతర్ల నాగేశ్వరరావు, షేక్ సైదులు, ఎనమనగండ్ల రవి, బోజడ్ల గోవిందరావు, తేజావత్ చందర్, పూనెం బాబు, గోవర్ధనగిరి దశరథ, ఎరిపోతు ముత్యాలు, ఈసాల పగడయ్య, అడపా రామనాథం, గుండా వెంకటరెడ్డి వేముల రామ్మూర్తి, బత్తుల శ్రీనివాసరావు, చావా నాగేశ్వరరావు, జి ఉపేంద్రచారి ఇతరులు పాల్గొన్నారు.

## విద్యార్థిని,విద్యార్థులు ప్రతిభను పెంపొందించుకోవాలి

**ఎంఎల్ఏ.డా,,తెల్లం.వెంకటరావు, ఐటిడిఏ. పిఓ. బి.రాహుల్,**



గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలలో చదువుతున్న గిరిజన విద్యార్థిని, విద్యార్థులు చదువుకుంటూ తనకు నచ్చిన క్రీడలలో తర్ఫీదు పొంది నేషనల్ స్థాయిలో పాల్గొనడంతో పాటు కళల పట్ల కూడా మక్కువ చూపించిమీలోనిప్రతిభనునైపుణ్యాలను పదిమంది గుర్తుంచుకునే విధంగా ప్రయత్నం చేయాలని భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు అన్నారు. శనివారం నాడు భద్రాచలం పట్టణంలోని గిరిజన సంక్షేమశాఖబాలికలఆశ్రమపాఠశాలలో గిరిజన సంక్షేమ శాఖ ఐటీడీఏ ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా గిరిజన ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలలో చదువుతున్న గిరిజన విద్యార్థినీ విద్యార్థుల వేసవి శిక్షణ శిబిరాల సదస్సుకు ముఖ్య అతిథిగా పాల్గొని ఐటీడీఏ పీవో బి రాహుల్ తో కలిసి ఆయనప్రారంభించారు. ఈసం దర్భంగాభద్రాచలంశాసనసభ్యులు తెల్లం వెంకట్రావువిద్యార్థినీ,విద్యార్థులనుఉద్దేశి ంచిమాట్లాడుతూమీతల్లిదండ్రులుమాపిల్లలుబాగాచదివిప్రయోజకులవుతారనిఅనేనమ్మకముతోఉంటారనివారినమ్మకాన్నివమ్ముచేయకుండాతప్పని సరిగా మీరందరూ బాగా చదివి వృద్ధిలోకి రావాలని,సమ్మర్ క్యాంపులునిర్వహించేది విద్యార్థిని, విద్యార్థులలో దాగివున్న ప్రతిభ మరియు నైపుణ్యాలను వెలికి తీసి వారిని ఉత్తములుగా తీర్చిదిద్దడానికి ఇటువంటి క్యాంపులు నిర్వహిస్తారని దానినివిద్యార్థిని,విద్యార్థులుసద్వినియోగం చేసుకోవాలని,అలాగేఇప్పటి నుండే భవిష్యత్తులో మీరు ఏమి కాదల్చుకున్నారో ఒక గోల్ అనేది మనసులో ఏర్పాటు చేసుకోవాలని, అందుకు తగినట్లు కష్టమైనపనినైనా ఇష్టంగాఎలాచేస్తామోఅలాగేచదువులో కూడా ముందుండాలని అన్నారు. అనంతరంఐటీడీఏపీవో.బి.రాహుల్, మాట్లాడుతూ ఈనెల ఇరవై ఐదు నుండి వచ్చే నెల తొమ్మిదో వ తేదీ వరకు పదిహేను రోజుల పాటు జరిగే సమ్మర్ క్యాంపులో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో చదివే విద్యార్థిని, విద్యార్థులు మీరు చదివే సబ్జెక్టులతో పాటు యోగ,డాన్స్,వివిధ క్రీడలు మరియు బొమ్మల పెయింటింగ్, కుట్లు,అల్లికలు,ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్, డాన్సింగ్,క్లాసికల్ డాన్స్,ఫోక్ డాన్స్, వ్యాసరచన పోటీలు,ఒక్క నిమిషం ప్రసంగాలు,దేశభక్తి గీతాలు పాడటం వంటి శిక్షణలు సరదా సరదాగాజరిగే కార్యక్రమాలు విద్యార్థిని విద్యార్థులు మంచిగానేర్చుకునేఅవకాశంవచ్చిందని, ఇటువంటి కళలు,కల్చరల్ యాక్టివిటీస్ నేర్చుకుంటే మనలో కాన్ఫిడెన్స్ పెరుగుతుందని,చదువులో ఎలా మంచి మార్కులు తెచ్చుకుంటామనీ పట్టుదలగా ఉంటామో,ఈ కళా నైపుణ్యం ఉన్నవారు పబ్లిక్ లోఎటువంటి భయం లేకుండా మాట్లాడడం అలాగే స్టేజ్ ఫియర్ లేకుండా మనలో కొత్త ఉత్సాహంతో మనసు ఉరకలువేస్తుందనిఅన్నారు. చదువులో రాణిస్తే ఎంత మంచి గుర్తింపు వస్తుందో,ఆటపాటలు, కల్చరల్ పట్లకూడామక్కువచూపించి బాగా నేర్చుకొని రాణిస్తే అంత గుర్తింపు వస్తుందని,ఈ పదిహేను రోజుల క్యాంపులో విద్యార్థినీ విద్యార్థులు తప్పనిసరిగా శిక్షణ తీసుకొని అశ్రద్ధ చేయకుండా ప్రతిరోజు మీ ఇంటి వద్ద రిహర్సల్ చేస్తూ ఉండాలని అన్నారు.

## ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు కృషితో త్వరలోనే ఇండస్ట్రియల్ కారిడార్



జిల్లాలోని మంచిర్యాల నియోజకవర్గ ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేస్తున్నారని, ఆయన కృషితో త్వరలోనే ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు కార్పొరేషన్ మేయర్ దర్ని మధుకర్ తెలిపారు. శనివారం కార్పొరేషన్ పరిధిలోని 15వ డివిజన్ లో నిర్వహించిన డివిజన్ సమీక్ష సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పాత వేంపల్లి గ్రామపంచాయతీ పరిధిలో నూతన ఇందిరమ్మ ఇండ్ల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా మేయర్ దర్ని మధుకర్ మాట్లాడుతూ, 15వ డివిజన్ లో కేటాయించిన ఇందిరమ్మ ఇండ్లు వేగవంతంగా పూర్తి అవుతున్నాయని తెలిపారు. రానున్న రోజుల్లో ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు సహకారంతో మరిన్ని ఇండ్లు మంజూరు అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో 15వ డివిజన్ కార్పొరేటర్ చింతపండు శ్రీనివాస్, మాజీ సర్పంచ్ గోనె సంజయ్ కుమార్, మాజీ ఉపసర్పంచ్ తిరుపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు నార్ల మహేందర్, డివిజన్ స్పెషల్ అధికారి శంకర్, హౌసింగ్ బోర్డ్ ఏఈ చందు, స్థానిక కాంగ్రెస్ నాయకులు, డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

## చిన్నారులు, గర్భిణుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

చిన్నారులు, గర్భిణుల ఆరోగ్యకరమైన భవిష్యత్తుపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ్ పక్వాడ 8వ విడత కార్యక్రమానికి జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అనిత లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, పోషణ్ పక్వాడ 8వ విడత కార్యక్రమం ఏప్రిల్ 9వ తేదీ నుండి 23వ తేదీ వరకు నిర్వహించడం జరిగిందని తెలిపారు. పిల్లలలో మొదటి 6 సంవత్సరాల కాలంలో మెదడు అభివృద్ధి గరిష్టంగా ఉంటుందని, ఈ విషయం ప్రధాన అంశంగా పరిగణలోకి తీసుకుని ప్రత్యేక దృష్టి సాధించడం జరిగిందని తెలిపారు. చిన్నారుల సమగ్ర అభివృద్ధికి పోషకాహారం అత్యవసరమని, గర్భిణి స్త్రీలు, చిన్నపిల్లలకు సరైన ఆహారం అందించడం ద్వారా ఆరోగ్యకరమైన భవిష్యత్తు నిర్మించవచ్చని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహించాలని తెలిపారు. గర్భిణులు, బాలల పోషకాహారం పై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, తొలి వేయి రోజులలో సరైన పోషణ, శిశు అభివృద్ధిపై దృష్టి సారించాలని, అంగన్వాడి కేంద్రాల ద్వారా ఆటల ఆధారిత విద్యను ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. పోషణ పంచాయతీలు, సామాజిక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, పిల్లలలో స్క్రీన్ టైమ్ తగ్గించే దిశగా తల్లిదండ్రులకు మార్గదర్శకాలు అందించాలని తెలిపారు.



## గ్రామీణ వైద్యులకు వృత్తి భద్రత కల్పించాలి



తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన జిఓ నెంబర్ 1272, జిఓ నెంబర్ 429 లను పరిగణలోకి తీసుకొని, ఆర్ఎంపి, పిఎంపి, గ్రామీణ వైద్యులకు చట్టబద్ధత కల్పించి, వృత్తి భద్రత కల్పించాలని తెలంగాణ రాష్ట్ర అనుభవ వైద్య సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు చొప్పరి శంకర్ ముదిరాజ్, రాష్ట్ర కార్యదర్శి గాదాసు శంకర్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రంగు రవీందర్ లు కోరారు. పట్టణ అనుభవ వైద్యుల సంఘం అధ్యక్షుడు గోనే గోవర్ధన్ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని సంఘం కార్యాలయంలో నిర్వహించిన సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గతంలో నిర్వహించిన శిక్షణ తరగతులను సమీక్షించి, వారికి సరైన గుర్తింపు ఇవ్వడంతో పాటు సరైన మార్గదర్శకాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షుడు కట్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి అడ్డూరి సాంబమూర్తి, కోశాధికారి వేముల నరసయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ మంద తిరుమల్ రెడ్డి లు పాల్గొన్నారు.

## 140వ మే డే పోస్టర్ ఆవిష్కరణ



పట్టణంలో శనివారం సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులచే ఐఎఫ్టియు ఆధ్వర్యంలో 140వ మే డే వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకుడు ఎండి జాఫర్ మాట్లాడుతూ, మేడే స్ఫూర్తితో కార్మికులందరూ కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ ల రద్దుకై, ఎనిమిది గంటల పని విధానం కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా కార్మికులకు 30 వేల రూపాయల కనీస వేతనం చెల్లించాలని, పని ప్రదేశాలలో కనీస వసతులు కల్పించాలని, కాంట్రాక్టింగ్, అవుట్సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు.

## పారదర్శకంగా క్వార్టర్ల కౌన్సెలింగ్



ఏరియాలోని ఖాళీగా ఉన్న క్వార్టర్ల కేటాయింపు కొరకు సింగరేణి ఎన్సీడబ్ల్యుఏ ఉద్యోగులకు పారదర్శకంగా కౌన్సెలింగ్ నిర్వహించినట్లు సింగరేణి ఏరియా ఐఈడి డిజిఎం కిరణ్ కుమార్ తెలిపారు. శనివారం ఏరియాలోని సిఈఆర్ క్లబ్లో క్వార్టర్ల కొరకు దరఖాస్తు చేసుకున్న కార్మికులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏరియాలో ఖాళీగా ఉన్న క్వార్టర్ల కేటాయింపు కొరకు మందమర్రి, శ్రీరాంపూర్, బెల్లంపల్లి ఏరియాలకు 93 క్వార్టర్ లను ప్రకటించగా, వీటికి 158 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకున్నారని, దరఖాస్తు చేసుకున్న ఉద్యోగులకు కౌన్సిలింగ్ నిర్వహించి, నిబంధనలు, సీనియార్టీ ప్రకారం 19 మంది అర్హులైన ఉద్యోగులకు క్వార్టర్లను కేటాయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా సీనియర్ పర్సనల్ అధికారి ఎం కార్తీక్, సివిల్ మేనేజ్మెంట్ ఆర్ వీణ, పాల్గొన్నారు.


## ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణలో మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి.. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



ప్రత్యేక సమగ్ర ఓటర్ల జబితా సవరణలో మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రాములు, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, ప్రత్యేక ఉప పాలనాధికారి చంద్రకళ లతో కలిసి అన్ని మండలాల తహశీల్దార్లు, ఎన్నికల విభాగం అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో మ్యాపింగ్ శాతాన్ని పెంపొందించడం అత్యవసరమని తెలిపారు. అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన 2002 ఓటర్ల జాబితాలు లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. జిల్లా, మండల స్థాయి అధికారులు తమ పరిధిలో పనిచేస్తున్న ఉద్యోగులు (రెగ్యులర్, ఒప్పంద, పొరుగు సేవలు, దినసరి, ఇతరులు), వారి కుటుంబ సభ్యులు తాము నమోదు చేయబడిన పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన బూత్ స్థాయి అధికారులను సంప్రదించి 2002 ఓటర్ల జాబితాలో ఎన్నికల మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఫారం 6, 7, 8 ద్వారా అందిన దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిశీలించి త్వరగా పరిష్కరించాలని, మరణించిన, ఇతర ప్రాంతాలకు మారిన ఓటర్ల వివరాలను గుర్తించి ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి పరిశీలించి వివరాలను ధ్రువీకరించి తొలగించాలని, సవరించాలని తెలిపారు. ఒకే నియోజకవర్గంలో చిరునామా మార్చుకున్న ఓటర్లకు నోటీసులు జారీ చేసి సరైన చిరునామాలో ఓటు నమోదు చేయాలని, ఇతర నియోజకవర్గాలు మారిన ఓటర్లను ప్రస్తుత జాబితా నుండి తొలగించాలని తెలిపారు. జిల్లాలో డబుల్ ఓటర్లను గుర్తించి తొలగించాలని, ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమం పై ప్రజలలో అవగాహన కల్పించేందుకు దినపత్రికలు, స్థానిక ఛానల్లలో స్క్రోలింగ్ నిర్వహించాలని తెలిపారు. మున్సిపల్, గ్రామీణ ప్రాంతాలలో చెత్త సేకరణకు ఉపయోగించే వాహనాల ద్వారా టామ్ టామ్ ప్రచారం నిర్వహించి ఓటర్లను చైతన్యపరచాలని తెలిపారు. జిల్లాలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని అధికారులు సమన్వయంతో కృషిచేసి విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బీబీనగర్ పెద్ద చెరువులో గుర్తు తెలియని మృతదేహం

జాతీయ రహదారి పక్కన గల బీబీనగర్ పెద్ద చెరువులో శనివారం మృత దేహాన్ని పోలీసులు కనుగొన్నారు. పట్టణానికి చెందిన చికెన్ షాప్ యజమాని గంగాధర్ గుర్తించిన పోలీసులు, పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



## దోమల వృద్ధి అరికట్టేందుకు పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి.. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



దోమల ద్వారా వ్యాప్తి చెందే మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వంటి వ్యాధులను నిరోధించేందుకు దోమల వృద్ధిని అరికట్టాలని, ఇందు కొరకు ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శనివారం ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని ఊరు మందమర్రిలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన శిబిరానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అనిత, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సుధాకర్ నాయక్, డాక్టర్ ప్రసాద్ లతో కలిసి హాజరై, కార్యక్రమ సంబంధిత గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, జిల్లాలో మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వ్యాధులకు చికిత్స అందుబాటులో ఉన్నప్పటికీ ముందస్తు జాగ్రత్తలు పాటించడం ద్వారా వ్యాధులను పూర్తిగా నిరోధించవచ్చని తెలిపారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని, వర్షాకాలంలో మురుగు కాలువలలో నీరు నిల్వ ఉండకుండా ప్రవహించేలా చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. దోమల అభివృద్ధిని అరికట్టేందుకు బ్లీచింగ్ పిచికారి, ఆయిల్ బాల్స్, స్ప్రే కార్యక్రమాలు చేపట్టాలని, ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించేలా అవగాహన కల్పించాలని, డ్రై డే కార్యక్రమాలలో పాల్గొనేలా ప్రజలను ప్రోత్సహించాలని తెలిపారు. జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో వ్యాధుల నియంత్రణపై ప్రజలకు అవగాహన కల్పించాలని, గ్రామపంచాయతీ, మున్సిపాలిటీలలో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. గ్రామీణ గిరిజన ప్రాంతాలలో ప్రభావిత ప్రాంతాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించాలని, ఇంటి పరిసరాలలో నీరు నిలువ ఉండే ప్రదేశాలను గుర్తించి వాటిని తొలగించాలని, వీధులన్నీ శుభ్రంగా ఉంచాలని, మురుగు కాలువలలో చెత్తాచెదారం తొలగించాలని తెలిపారు. మలేరియా పరీక్ష కొరకు ఆరోగ్య కార్యకర్తల దగ్గర ఉచిత రక్త పరీక్ష కిట్ల ద్వారా చర్యలు చేపట్టి, ఉచిత మందుల సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. వేసవిలో ఉష్ణోగ్రత అధికంగా ఉన్న నేపథ్యంలో ప్రజలు సమయపాలన పాటిస్తూ తగు ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలని, వడదెబ్బకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

# హైదరాబాద్ సీఎల్పీ మీడియా పాయింట్ వద్ద ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు ముగిసిన ఆర్టీసీ సమ్మెపై మాట్లాడారు

గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు, గౌరవ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గారు, మంత్రులు పోన్నం ప్రభాకర్ గారు, శ్రీధర్ బాబు గారి ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా కొనసాగుతున్న ఆర్టీసీ సమ్మెపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని తెలిపారు. కార్మికుల సంక్షేమం పట్ల ఈ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.మూడు రోజుల పాటు ఆర్టీసీ కార్మికులతో చర్చలు జరిపి వారి సమస్యలను సమగ్రంగా తెలుసుకుని పరిష్కార మార్గాలను అన్వేషించామని, కార్మికుల పక్షాన ప్రభుత్వం అండగా నిలిచామని పేర్కొన్నారు. సమ్మె సమయంలో ఒక ఆర్టీసీ డ్రైవర్ ఆత్మహత్యకు పాల్పడటం ఎంతో బాధాకరమని అన్నారు. ఆ కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సహాయంతో పాటు కుటుంబ సభ్యులకు ఉద్యోగ అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చారు. స్థానిక ఎమ్మెల్యే శ్రీ గంటి మాధవరెడ్డి గారు కూడా ఆ కుటుంబానికి




తన వంతు ఆర్థిక సహాయం అందించారని తెలిపారు.
ఆర్టీసీ కార్మికుల సమస్యలు గత
దీ=ూ పరిష్కారం చేయకుండా గత
ప్రభుత్వ హయాంలో 24 మంది
ఆర్ టీ సి కార్మికులు చని పోవటానికి కే సి ఆర్ కే టీ ఆర్ హరిశరావు కారకులుకారా
కార్మికులను అనవసరంగా
రెచ్చగొట్టి ఇప్పుడు ఆర్ టీ సి డ్రైవర్ చనిపోవటానికి కూడ
కారకులు కూడ బి ఆర్ ఎస్
ప్రభుత్వం వాళ్ళు చేసిన అప్పులు
పేరుకు పోయినవి వాటిని దశలవారీగా పరిష్కరించేందుకు ప్రస్తుత ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. కార్మికుల సంక్షేమం కోసం పలు కీలక నిర్ణయాలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. రిమోల్ సర్వీసుల్లో పనిచేస్తూ ఇబ్బందులు పడుతున్న సుమారు 300 మంది కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి సంక్షేమ పథకాలను అమలు చేస్తూనే, ఆర్థిక వ్యవస్థను సమతుల్యం చేస్తూ కార్మికుల హక్కులను కాపాడుతున్నామని స్పష్టం చేశారు.కార్మికుల సమస్యలను పరిష్కరించడం, వారి కుటుంబాలకు భరోసా కల్పించడం, వారి హక్కులను రక్షించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు..


## గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారిని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు మర్యాదపూర్వకంగా కలిశారు.



ఈ సందర్భంగా నకిరేకల్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులను మంజూరు చేయాలని ముఖ్యమంత్రి గారికి నియోజకవర్గ అభివృద్ధి పనులు విషయాలు విన్న వించారు దీని పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డీ
సానుకూలంగా స్పందించారు.
అంతే కా కుండా నియోజకవర్గంలో
ప్రజలు ఎలాంటి ఇబ్బంది కలగ కుండ నువ్వు చూసు కో నిధుల విషయం లో నాకు వదిలేయ్ నేను చూసుకుంటా ప్రజలకు
ఏ విషయంలో ఇబ్బంది కలుగ నీయక్ అని హామీఇచ్చారు

శనివారం రోజున సమయం:ఉదయం 11: గంటలకు హైదరాబాద్ ఉప్పల్ భాగయాత్ ఆఫీస్ ప్రక్కన హాల్లో నిర్వహించే ముఖ్య సదస్సుకు హాజరై విజయవంతం చేయండి.
మేడి పాపన్న.
వీ=ూ జాతీయ నాయకులకు.
రాష్ట్ర నాయకులకు.
జిల్లా అధ్యక్షులకు
మరియు. నియోజకవర్గ
ఇంచార్జీలకు మండల అధ్యక్షులకు నాయకులకు
విజ్ఞప్తి చేస్తూ తెలియజేయునది.

విషయము:-
లిమన సంఘం ఆధ్వర్యంలో గత మార్చ్ 30 వ తారీకు న ఇందిరా పార్క్ వద్ద నిర్వహించిన ధర్నా విజయవంతం పైన రివ్యూ.
లిదళితుల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిపై ఎలా ముందుకు పోవాలి అనేదానిపై చర్చ.
లిసంఘం యొక్క భవిష్యత్ కార్యాచరణపై
కులంకుషంగా చర్చించుట.
లికేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా సబ్సిడీ లోన్లు మంజూరు చేయించుకునే విషయంలో ఎవరెవరు ఏ ఏ యూనిట్లు పెట్టుకోవాలి వాటిని ఎలా మంజూరు చేయించుకోవాలి అనేదానిపై దానికి సంబంధించిన బ్యాంకు వారితో సత్సంబంధాలు కలిగిన ఉన్న మీడియేటర్స్ కూడా ఈ యొక్క మీటింగ్ రోజున హాజరవుతారు కాబట్టి గతంలో అప్లికేషన్లు చేసుకున్న వారితో పాటుగా నూతనంగా అప్లికేషన్లు చేసుకునే వారు కూడా పూర్తిస్థాయి సర్టిఫికెట్లతో హాజరై వారు ఇచ్చే సలహాలు సూచనల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ద్వారా గాని కేంద్ర ప్రభుత్వం ద్వారా గాని సబ్సిడీ రుణాలు పొందే విధంగా ప్రతి ఒక్కరు కృషితో ముందుకు రావాలి.
ఈ విషయాలన్నీ కులం కుశంగా చర్చించుకోవడం కోసం ప్రతి ఒక్కరూ సమయపాలన పాటించి ఉదయం 11 గంటలకు హాజరు కాగలరని తెలియజేస్తున్నాను ఇట్లు.



మేడి పాపన్న మాదిగ రాష్ట్ర అధ్యక్షులు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి తెలంగాణ










ప్రయాణికుల, ఆర్టీసీ కార్మికుల సంక్షేమానికి కట్టుబడి ఉన్న ప్రభుత్వం

13 గంటల సుదీర్ఘ చర్చలు జరిపి ఉద్యోగుల డిమాండ్లకు పరిష్కారం

ప్రభుత్వ చిత్తశుద్ధికి జేఏసీ నేతల హర్షం



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షురాలు గౌరవ శ్రీమతి ఝాన్సీ రాజేందర్ రెడ్డి (జాన్సమ్మ) గారు కొడకండ్ల మండల కాంగ్రెస్ నాయకులకు ముఖ్యమైన దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ --- పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో పని చేయాలని సూచించారు.

ప్రజా ప్రభుత్వంలో గౌరవ ముఖ్యమంత్రి గారు మరియు స్థానిక ఎమ్మెల్యే గౌరవ శ్రీమతి మామిడాల యశస్విని రెడ్డి గారు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు ప్రతి పేద కుటుంబానికి చేరే విధంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, పార్టీని గ్రామ స్థాయిలో మరింత బలోపేతం చేయాలని ఆదేశించారు. అదేవిధంగా --- పార్టీలో నిబద్ధతతో, కష్టపడి పని చేసే వారికి తగిన గుర్తింపు ఇవ్వడంతో పాటు, భవిష్యత్తులో ఉన్నత పదవులు కల్పించేలా పార్టీ కట్టుబడి ఉందని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్, మండల అధ్యక్షులు, ముఖ్య నాయకులు, మండల కోఆర్డినేటర్లు, ఎంపీటీసీ క్లస్టర్ కోఆర్డినేటర్లు, ప్రజా ప్రతినిధులు మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.





# మేయర్ కు 32 వ డివిజన్ ప్రజల ఘన సన్మానం.



**నల్లగొండ టౌన్,అన్వేషనేత్రం, ఏప్రిల్ 25:**

పట్టణంలోని 32వ డివిజన్ నుండి కార్పొరేటర్ గా అత్యధిక మెజార్టీతో గెలిచిన బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గా ఎన్నిక కావడంతో హర్షం వ్యక్తం చేస్తూ మేయర్ చైతన్య శ్రీనివాస్ రెడ్డిని 32 వ డివిజన్ యెలిశాల కాలనీ వాసులు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించి స్వీట్లు తినిపించి, ఆంజనేయ స్వామి విగ్రహ జ్ఞాపికను బహుకరించారుఈ సందర్భంగా తమ డివిజన్ నుండి కార్పొరేటర్ గా ఎన్నికై నగర తొలి మేయర్ గా బాధ్యతలు స్వీకరించడం అందరికీ ఎంతోగర్వకారణంగా ఆనందంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. దిన దినాభివృద్ధి చెందుతున్న నల్లగొండ నగరం బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి నాయకత్వంలో మరింత అభివృద్ధి పదంలో ముందుకు సాగుతూ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో రాష్ట్రంలోనే నెంబర్ వన్ కార్పొరేషన్ గా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. తమ కాలనీ తరఫున నిరంతరం బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డికి అన్ని రకాలుగా వెన్నుదన్నుగా నిలుస్తామని చెప్పారు. తమ కాలనీలో ఎలాంటి సమస్యలు లేకుండా గత నాలుగు పర్యాయాలుగా విజయం సాధించడంతోపాటు తమ అందరికీ నిరంతరం అందుబాటులో ఉంటూ అన్ని విధాలుగా సహకారం అందిస్తున్న బుర్రి శ్రీనివాస్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండకింది సత్తిరెడ్డి, కోటగిరి దైవాదినం, బచ్చు మురళి, కాపర్తి లక్ష్మీ నరసయ్య, తల్లం వెంకటేశం శివకోటి నెహ్రూ,రంగా విద్యాసాగర్, లింగాల సోమయ్య,వెంకన్న, మోదుగు పాండు,కోటగిరి రామకృష్ణ శ్రీధర్, చెర్రీ,వాసు,కాంగ్రెస్ పార్టీ నాయకులు వంగాల అనిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మీడియా వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం పెంచాలి





## మేడ్చల్ అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా**

మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు బాధ్యతాయుతంగా వ్యవహరించి మీడియా వ్యవస్థ పై ప్రజల నమ్మకాన్ని పెంపొందించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ డి విజయేందర్ రెడ్డి ఆకాంక్షించారు. శనివారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ మందిరం లో నూతన మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన డిస్ట్రిక్ట్ మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులకు జిల్లా అదనపు కలెక్టర్ డి విజయేందర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అర్హులైన వారికి అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయాలని, 252 జి ఓను అనుసరించి నిబంధనలు పాటించాలని అన్నారు. అక్రిడిటేషన్ ప్రక్రియ సజావుగా జరిగే విధంగా చూడాలని నియమ నిబంధనలు పాటించాలని, ఎప్పటికప్పుడు కమిటీ సభ్యులతో అన్ని విషయాలు చర్చించి ముందుకు వెళ్లాలని సూచించారు. మీడియా ప్రతినిధులు ప్రజలకు ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను సరిగ్గా చేరవేయడంలో కీలక పాత్ర పోషిస్తారని అన్నారు. ఎవరైనా అక్రిడిటేషన్ కోసం నకిలీ ధ్రువపత్రాలు సమర్పించినచో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అంతకుముందు కమిటీ సభ్యులు అక్రిడిటేషన్ ప్రక్రియ గురించి తమ అనుభవాలను పంచుకొని, ఈ ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా సాగే విధంగా పలు సూచనలు చేశారు. అనంతరం కమిటీ సభ్యులు జిల్లా అదనపు కలెక్టర్ ను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సభ్యులు మోతె వెంకట్ రెడ్డి, గడ్డమీది బాలరాజు, రవిచందర్, రామారావు, ప్రసాద్, భూపాల్,అబ్దుల్ సామీ, మహమూద్, డిపిఆర్వో స్వర్ణలత, సిబ్బంది పాల్గొన్నారు.

# "స్వీయ గణన "విధానాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి. జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్ .

**నల్లగొండ టౌన్,అన్వేషనేత్రం, ఏప్రిల్ 25 :**

జనగణన–2027 ప్రక్రియలో భాగంగా, ప్రజల సౌకర్యార్థం ప్రవేశపెట్టిన "స్వీయ గణన" విధానాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఒక కోరారు.శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ, ? రాష్ట్రంలో స్వీయ గణన ప్రక్రియ 26 ఏప్రిల్ 2026 నుండి 10 మే 2026 వరకు నిర్వహించడం జరుగుతుందని, జనగణనను ప్రభుత్వం రెండు దశల్లో నిర్వహిస్తున్నదని మొదటి విడత ? మే 11 నుండి జూన్ 9 వరకు హౌస్ లిస్టింగ్ హౌస్ సెన్సెస్ ఉంటుందని, ఫిబ్రవరి 9, 2027 నుండి ఫిబ్రవరి 28, 2027 వరకు జనగణన ఉంటుందని తెలిపారు. జనగణన ప్రక్రియలో భాగంగా ముఖ్యమైన స్వీయ గణనలో అందరూ భాగస్వాములు కావాలని,?ప్రజలు తమ వివరాలను స్వయంగా అధికారిక వెబ్ పోర్టల్ సి .సెన్సస్. గౌ. ఇన్ ద్వారా నమోదు చేసుకోవాలని కోరారు.?కుటుంబ సభ్యుల్లో ఎవరైనా ఒకరు 15 నుండి 20 నిమిషాల్లో ఈ ప్రక్రియను పూర్తి చేయవచ్చని,?నమోదు పూర్తయ్యాక మొబైల్ లేదా ఇమెయిల్‌కు ఒక సైడ్ వస్తుందని,? తర్వాత దశలో ఎన్యూమరేటర్ ఇంటికి వచ్చినప్పుడు ఈ సైడ్ చూపిస్తే నమోదు ధృవీకరణ పూర్తవుతుందని తెలిపారు. నల్గొండ జిల్లాలో 5 లక్షల 3 వేల గృహాలు




ఉన్నాయని, 3729 హౌసింగ్ బ్లాక్ లను, 479 సర్కిల్లను ఏర్పాటు చేయడం జరిగిందని, 3179 గణకులను 5031 మంది సూపర్వైజర్లను, 41 మంది చార్జి అధికారులను నియమించినట్లు ఆయన వెల్లడించారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొదటిసారి నిర్వహిస్తున్న ఈ జనగణన పూర్తిగా డిజిటల్ స్థాయిలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ విడత నిర్వహించే జనగణమనలో కులం వివరాలను కూడా నమోదు చేయడం జరుగుతుందని, జనగణనకు సంబంధించి నాలుగు విడతల శిక్షణ నిర్వహించాల్సి ఉండగా, ఇదివరకే రెండు విడతలు పూర్తి చేశామని ,ఏప్రిల్ 27 నుండి మూడో విడత శిక్షణ ఇవ్వనున్నామని వెల్లడించారు.స్వీయగణనపై విస్తృత ప్రచారం కల్పించాలని, ప్రజలందరూ భాగస్వాములు అయ్యేలా చూడాలని, దీనివల్ల రాష్ట్ర, జాతీయ స్థాయిలో రూపొందించే పథకాలకు ఇది ఎంతో ఉపయోగపడుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె .శ్రీనివాస్, సిపిఓ శ్రీనివాస్ నాయక్, డి పి ఆర్ ఓ యు. వెంకటేశ్వర్లు, హాజరయ్యారు.

# పేదలకు సొంతింటి కల నెరవేరుతుంది.

**అర్హులైన వారందరికీ ఇందిరమ్మ.**

**పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి.**



**నల్లగొండ టౌన్,అన్వేషనేత్రం, ఏప్రిల్ 25:**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేద ప్రజల సొంతింటి కల నెరవేరుతుందని నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి అన్నారు .శనివారం నల్గొండ పట్టణంలోని 13వ డివిజన్ విద్యుత్ నగర్ కాలనీలో పస్తాం శ్రీను – సంధ్య దంపతులు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇందిరమ్మ ఇంటితో పేద ప్రజల కళ్ళల్లో ఆనందం కనిపిస్తుందన్నారు.మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్గొండ నియోజకవర్గంలో 3500 ఇండ్లు, నల్గొండ పట్టణంలో 650 ఇండ్లు మంజూరు చేయించారని అన్నారు.ఇండ్లు మంజూరైన లబ్ధిదారులంతా ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని కోరారు.ఇందిరమ్మ ఇండ్ల కోసం ప్రభుత్వం ఇస్తున్న రూ. 5లక్షలతో పాటు కొంత మొత్తాన్ని కలుసుకుని ఇండ్లు నిర్మించుకుంటున్నారని అన్నారు.ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహంతో పేద ప్రజల సొంతింటి కల నెరవేరుతుందని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చొరవతో నల్గొండ నియోజకవర్గంలో అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవుతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య,34 డివిజన్ కార్పొరేటర్ ఏదుళ్ల శ్రీధర్ రెడ్డి, 13 డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కంచర్లకుంట్ల వెంకటరెడ్డి, నాయకులు దోనాల నాగార్జున రెడ్డి, కత్తుల రాంబాబు, నిమ్మనగోటి రమేష్, శ్రీకాంత్ రెడ్డి, పసత్ అలీ, చెరుపల్లి మురళి, గోవర్ధనగిరి, బొజ్జ వెంకన్న, గుజ్జుల నాగిరెడ్డి, రమేష్ గౌడ్, సంపత్ పాల్గొన్నారు.

# జనగణన పనుల్లో ఎంఈఓలకు హోదా లేక గందరగోళం... అధికారిక ఉత్తర్వులు ఇవ్వాలంటూ కలెక్టర్‌కు వినతి

జనగణన--2027 కార్యక్రమంలో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నప్పటికీ మండల విద్యాధికారులకు (ఎంఈఓలు) ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ఉత్తర్వులు లేకపోవడం గందరగోళానికి దారితీస్తోందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే నేలస్థాయిలో అనేక కీలక పనులు చేపడుతున్నప్పటికీ, అధికారిక హోదా లేకపోవడంతో పరిపాలనా సమస్యలు తలెత్తుతున్నాయని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. జనగణనకు సంబంధించిన సిబ్బంది సమీకరణ, శిక్షణా కార్యక్రమాల నిర్వహణ, కేంద్రాల ఏర్పాట్లు, ప్రాథమిక ప్రణాళికల అమలు వంటి పనులను ఎంఈఓలు నిర్వహిస్తున్నారని తెలిపారు. అయితే ఈ బాధ్యతలు అన్నీ అధికారిక ఉత్తర్వులు లేకుండానే కొనసాగుతున్నందున నిర్ణయాధికారంలో స్పష్టత లేకపోవడం, ఫీల్డ్ స్థాయిలో సిబ్బంది సహకారం పొందడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని వివరించారు. జనగణన వంటి అత్యంత ప్రాధాన్యమైన జాతీయ కార్యక్రమం సజావుగా సాగాలంటే బాధ్యతలు నిర్వహిస్తున్న అధికారులకు తగిన హోదా, అధికారాలు అవసరమని ఎంఈఓలు అభిప్రాయపడ్డారు. ఈ క్రమంలో మండల విద్యాధికారులను "అడిషనల్ ఛార్జ్ సెన్సస్ ఆఫీసర్లుగా" అధికారికంగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. ఈ వినతిపై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు తెలిసింది. సమస్యను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు సమాచారం. జనగణన--2027 కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు తాము పూర్తిస్థాయిలో కృషి చేస్తామని ఎంఈఓలు స్పష్టం చేశారు. అధికారిక ఉత్తర్వులు జారీ అయితే పనుల్లో సమన్వయం మెరుగై, అమలు వేగవంతం అవుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీజీహెచ్ఎంఏ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పి. మురళి క్రిష్ణ, ఎంఈఓ నాగ్యనాయక్, ఎంఈఓ లక్ష్మణ్ సింగ్, జీహెచ్ఎం బసిత్ పాల్గొన్నారు.





| TIME | PROGRAMME | PLACE | INVITED BY |
| --- | --- | --- | --- |
| 07:59 AM | MARRIAGE CEREMONY Hariharan Sai – Deeksha | HITEX Hall-4, Hitech City, Hyderabad | C/O Gangula Kamalakar, MLA - Karimnagara |
| 11:00 AM | MARRIAGE CEREMONY Sushma – Sandeep | Podduturi Jewel Gardens, Waddepally, Hanamkonda | C/O Kammagani Nagaiah, Palakurthy |
| 11:30 AM | MARRIAGE CEREMONY Swetha – Sudheer Rao | Vinayaka Convention Hall, Near DPS, Rampur, Warangal | C/O Veeramaneni Yakantha Rao |
| 12:00 PM | INDIRIAMMA HOUSE WARMING CEREMONY | Perikedu Village, Rayaparthy Mandal | C/O Sarpanch Sailu |
| 12:15 PM | SAREE CEREMONY | Gunturpally, Perikaid, Rayaparthy | C/O Hamya Naik |
| 12:30 PM | RECEPTION Shyamala – Ravi | Their Residence, Venkateshwarapally, Rayaparthy | C/O Upa Sarpanch, Yakanna |
| 01:00 PM | MARRIAGE CEREMONY Shyamala – Akhil | Their Residence, Darya Thanda, Sannur, Rayaparthy | C/O Upa Sarpanch, Yakanna |
| 01:30 PM | CHALI VENDRAM OPENING | 6th Ward, Thorrur | C/O Counsellor, Peddagani Kalavathi Somanna |
| 02:00 PM | ENGAGEMENT OF PEDDAGANI SOMMAIAH DAUGHTER - LUNCH | Their Residence, Thorrur | C/O Peddagani Somaiah |
| 03:00 PM | MARRIAGE CEREMONY Charan – Sri Laxmi | Kalyana Laxmi Gardens, Fathepuram, Thorrur | C/O Village President, Ammapuram |
| 03:30 PM | MARRIAGE CEREMONY Yashadwini – Rakesh | Bhonagiri Narasimhayya Function Hall, Thorrur | C/O Sravan, Municipal Chairmen |
| 04:00 PM | MARRIAGE CEREMONY Anil Kumar – Ushasri | Their Residence, Bommera, Palakurthy | C/O Rapaka Sathya Narayana, Block |


# పాలకుర్తి నియోజకవర్గం కొడకండ్ల మండలంలో జరిగిన ఈ కార్యక్రమం యువ సైనికుడు అందిస్తున్న సేవలను గుర్తించి, ఝాన్సీ రెడ్డి గారు శివ కు ఘనంగా శాలువాతో సన్మానించారు

## లియువ సైనికుడు బోలగాని శివ గౌడ్‌కు ఘన సన్మానం

లికొడకండ్ల:లి పాలకుర్తి నియోజకవర్గం కొడకండ్ల మండలంలో కాంగ్రెస్ పార్టీ యువ సైనికుడిగా చురుకైన పాత్ర పోషిస్తున్న లిబోలగాని శివ గౌడ్లి గారిని లిఝాన్సీ రెడ్డిలి గారు శాలువాతో ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి గారు మాట్లాడుతూ:

లి శివ గౌడ్ పార్టీ కోసం అందిస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు.

లి రాబోయే రోజుల్లో సోషల్ మీడియా వేదికగా పార్టీ సిద్ధాంతాలను, ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో మరింత కీలకంగా వ్యవహరించాలని కోరారు.

లిపాల్గొన్న ముఖ్య నాయకులు:లి

ఈ కార్యక్రమంలో శివ గౌడ్‌ను ప్రోత్సహిస్తూ పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు:

1. లిసురేష్ నాయక్లి (కొడకండ్ల మండల అధ్యక్షులు)
2. లిదరావత్ రాజేష్ నాయక్లి (పాలకుర్తి నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు)
3. లిదూదిమెట్ల యాకేష్ యాదవ్లి (కొడకండ్ల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు)

వీరితో పాటు మండల స్థాయి నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని శివ గౌడ్‌కు అభినందనలు తెలిపారు.



RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

# ఆట



# చిక్కుల్లో యూసఫ్ పఠాన్

మహానగరం ముంబైలోని బైకుల్లా ప్రాంతంలో జరిగిన ఒక చిన్న వివాదం చిలికి చిలికి గాలివానలా మారి, చివరకు పోలీసు కేసులకు దారితీసింది. టీమ్ ఇండియా మాజీ ఆటగాడు యూసుఫ్ పఠాన్ మామ, ఆయన కుమారుడు మరియు మరో బంధువు కలిసి ఒక వ్యక్తిపై, అతని కుటుంబంపై దాడి చేశారనే ఆరోపణలతో ముంబై పోలీసులు వారిని అరెస్ట్ చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. ఈ గొడవ రెండు రోజుల క్రితం ప్రారంభమైంది. ముంబైలో కురిసిన వర్షాలకు రోడ్లపై గుంతల్లో నీరు చేరింది. ఆ దారిలో వెళ్తున్న ఒక కారు, గుంతలోని నీటిని రోడ్డు పక్కన ఉన్న వ్యక్తిపై చిమ్మింది. ఈ చిన్న కారణంతో ఆగ్రహానికి గురైన నిందితులు, కారులో ఉన్న వ్యక్తితో వాగ్వాదానికి దిగారు. అది కాస్తా ముదిరి పరస్పర దాడుల వరకు వెళ్లింది. ఈ ఘటనపై బాధితులు ఫిర్యాదు చేయడంతో రంగంలోకి దిగిన బైకుల్లా పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో భాగంగా పోలీసులు పలు కీలక ఆధారాలను సేకరించారు.ఘటనా స్థలంలో ఉన్న సీసీటీవీ కెమెరాల ద్వారా నిందితులను స్పష్టంగా గుర్తించారు.దాడికి ఉపయోగించిన వెదురు కర్రలు, బేస్ బాల్ బ్యాట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.నిందితులపై భారతీయ న్యాయ సంహిత (గతంలో ఖాజ) లోని సెక్షన్ 118(2), 115(2), 324, 352, 351(2), మరియు 3(5) కింద కేసులు నమోదు చేశారు.ప్రస్తుతం ముగ్గురిని అరెస్ట్ చేయగా, ఈ కేసులో మరో వ్యక్తి పరారీలో ఉన్నట్లు సమాచారం. నిందితులను కోర్టులో హాజరుపరిచినప్పుడు, ప్రత్యక్ష సాక్షుల వాంగ్మూలాలు మరియు సీసీటీవీ ఫుటేజ్ తమ వద్ద బలంగా ఉన్నాయని పోలీసులు కోర్టుకు వివరించారు. ప్రస్తుతం ఎన్నికల ప్రచార పర్వం కొనసాగుతున్న తరుణంలో,ఒక సిట్టింగ్ ఎంపీ అయిన యూసుఫ్ పఠాన్ బంధువులు ఇలాంటి గొడవల్లో అరెస్ట్ కావడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రత్యర్థి పార్టీలు ఈ అంశాన్ని ప్రచారంలో ప్రస్తావించే అవకాశం కనిపిస్తోంది.నగరాల్లో పెరుగుతున్న ట్రాఫిక్, ఒత్తిడి వల్ల చిన్న చిన్న కారణాలకే ప్రజలు విచక్షణ కోల్పోయి దాడులకు దిగడం ఆందోళన కలిగిస్తోంది. రోడ్డుపై వెళ్లేటప్పుడు సహనం పాటించకపోతే, అది ఎంతటి వారినైనా చట్టం ముందు నిలబెడుతుందని ఈ ఘటన మరోసారి నిరూపించింది. పోలీసులు పరారీలో ఉన్న మరో వ్యక్తి కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.

# ప్రఫుల్ హింగేపై సన్‌రైజర్స్ హైదరాబాద్ వేటు



వరుసగా రెండు మ్యాచ్‌లు గెలిపించిన యువ పేసర్ ప్రఫుల్ హింగేపై సన్‌రైజర్స్ హైదరాబాద్ వేటు వేసింది. ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా ఢిల్లీ క్యాపిటల్స్‌తో ఉప్పల్ వేదికగా జరుగుతున్న మ్యాచ్‌లో రెండు మార్పులతో బరిలోకి దిగిన సన్‌రైజర్స్ హైదరాబాద్.. ప్రఫుల్ హింగే, లివింగ్ స్టోన్‌లను తుది జట్టు నుంచి తప్పించి ఇంపాక్ట్ సబ్‌స్టిట్యూట్ లిస్ట్‌లో చేర్చింది.పిచ్ స్పిన్ బౌలింగ్‌కు అనుకూలంగా ఉంటుందనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నామని సన్‌రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్ ఇషాన్ కిషన్ తెలిపాడు. ఎక్కువ స్పిన్ ఆప్షన్స్ కోసం ప్రఫుల్ హింగేను పక్కనపెట్టామని చెప్పాడు. దిల్షాన్ మదుషంక తుది జట్టులోకి వచ్చాడని ఇషాన్ కిషన్ తెలిపాడు. అయితే ప్రఫుల్ హింగే, మదుషంకలో ఒకరే ఇంపాక్ట్ ప్లేయర్‌గా ఆడుతారని చెప్పాడు.ఈ మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగింది. టాస్ సందర్భంగా మాట్లాడిన ఇషాన్ కిషన్.. గత మ్యాచ్‌లతో పోల్చితే ఇది భిన్నమైన వికెట్ అని తెలిపాడు. 'ఈ పిచ్‌పై ఇప్పుడే ఒక నిర్ణయానికి రాలేం. ఎందుకంటే గత కొన్ని మ్యాచ్‌ల్లో మేం ఆడిన వికెట్ లాగా ఇది లేదు. పిచ్ కండిషన్స్ బట్టి ఆడాల్సి ఉంది. ఈ రోజు మా తుది జట్టులో కొన్ని మార్పులు ఉన్నాయి, మధుషంక బరిలోకి దిగుతుండగా.. ప్రఫుల్ హింగే బెంచ్‌కే పరిమితం కానున్నాడు. ఈ విషయంపై నాకు క్లారిటీ లేదు. హర్ష్‌దూబే తిరిగి జట్టులోకి వచ్చాడు. ఎందుకంటే ఇది కొంచెం స్లో ట్రాక్. వికెట్లు తీయడానికి మాకు స్పిన్ ఆప్షన్ ఉండాలని ఈ నిర్ణయం తీసుకున్నాం. మా కుర్రాళ్లు అద్భుతంగా రాణిస్తున్నారు. ఫలితాలను చూసి ఈ మాట చెప్పడం లేదు. మా ప్రణాళికలను వారు అమలు చేస్తున్న విధానం, వారి మనస్థత్వం చూసి ఈ మాట అంటున్నా. మరోవైపు ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్ అక్షర్ పటేల్ టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్నాడు. టాస్ విషయంలో తమకు అదృష్టం కలిసి వస్తుందన్నాడు. ఢిల్లీ క్యాపిటల్స్ తరఫున 100 మ్యాచ్‌లు ఆడుతానని అనుకోలేదని, ఈ రోజు విజయం దక్కుతుందనే ఆశాభావంతో ఉన్నానని వెల్లడించాడు. తమ తుది జట్టులో ఒక మార్పు చేశామని చెప్పిన అక్షర్ పటేల్.. ఆకీబ్ స్థానంలో నితీష్ రాణా బరిలోకి దిగుతున్నాడని తెలిపాడు.

# చాహల్ వద్దు.. కోహ్లీ లాంటోడు కావాలి



## బిగ్‌బాస్ 13 ఫేమ్, ప్రముఖ స్పోర్ట్స్ యాంకర్ షెఫాలీ బగ్గా

టీమిండియా వెటరన్ స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్‌తో తాను డేటింగ్ చేస్తున్నట్లు వచ్చిన వార్తలను బిగ్‌బాస్ 13 ఫేమ్, ప్రముఖ స్పోర్ట్స్ యాంకర్ షెఫాలీ బగ్గా కొట్టిపారేసింది. ఇలాంటి వార్తలతో తాను విసిగిపోయానని అసహనం వ్యక్తం చేసింది. కలిసి డిన్నర్ చేసినంత మాత్రాన డేటింగ్ అంటూ ప్రచారాం చేస్తారా? అని మండిపడింది.యుజ్వేంద్ర చాహల్‌తో కలిసి షెఫాలీ బగ్గా ఉన్న వీడియో ఒకటి వైరల్ కావడంతో ఈ ఇద్దరూ డేటింగ్‌లో ఉన్నారనే పుకార్లు వెలువడ్డాయి. తాజాగా ఈ వార్తలపై స్పందించిన షెఫాలీ బగ్గా.. తనకు చాహల్ వద్దని, కోహ్లీలాంటి అబ్బాయి కావాలని పేర్కొంది. ఇలాంటి చిన్న చూపుతో తాను విసిగిపోయానని పేర్కొంది. వాస్తవం ఏంటో తనకు, తన ఆత్మీయులకు తెలుసు అని పేర్కొంది. తనకు క్రికెటర్లతో డేటింగ్ చేసే ఉద్దేశం లేదని స్పష్టం చేసింది. 'ఇది నా వృత్తి. నా ప్రొఫెషన్, వ్యక్తిగత జీవితాన్ని కలిపే ఉద్దేశం అస్సలు లేదు. అందుకే క్రికెటర్లతో డేటింగ్ చేసే ఆలోచన నాకు లేదు. నాకు విరాట్ కోహ్లీ లాంటి భాగస్వామి కావాలి.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

# సినిమా

CINEMA



# చిరుతో బాబీ సినిమా

## నెగెటివ్ రోల్‌లో డింపుల్ హయతి

టాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద 'వాల్తేరు వీరయ్య'తో మ్యాజిక్ చేసిన మెగాస్టార్ చిరంజీవి, మాస్ డైరెక్టర్ బాబీ కొల్లి మళ్ళీ చేతులు కలిపారు. చిరంజీవి కెరీర్‌లో 158వ చిత్రంగా తెరకెక్కుతున్న ఈ సినిమా ప్రస్తుతం ప్రీ-ప్రొడక్షన్ పనులను ముగించుకుని షూటింగ్‌కు సిద్ధమవుతోంది. ఇప్పటికే మలయాళ సూపర్ స్టార్ మోహన్‌లాల్, బాలీవుడ్ నటుడు అనురాగ్ కశ్యప్ పేర్లు కూడా పరిశీలనలో ఉన్నాయి. ఇక ఈ సినిమాలో చిరు సరసన ప్రియమణి హీరోయిన్‌గా నటించే అవకాశం ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. కాగా, ఈ చిత్రానికి సంబంధించి తాజాగా వినిపిస్తున్న ఒక క్రేజీ అప్‌డేట్ సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. ఈ సినిమాలో ఒక కీలక పాత్ర కోసం బోల్డ్ బ్యూటీ డింపుల్ హయాతిని ఎంపిక చేసినట్లు సమాచారం. సాధారణంగా డింపుల్ హయాతి అంటే గ్లామర్ పాత్రలకు కేరాఫ్ అడ్రస్. కానీ బాబీ ఈ సినిమాలో ఆమెను సరికొత్తగా చూపించబోతున్నారట. ఇందులో ఆమె హీరోయిన్ కాదు అని, నెగిటివ్ షేడ్స్ ఉన్న ఒక పవర్‌ఫుల్ పాత్రలో కనిపిస్తుందని తెలుస్తోంది. మెగాస్టార్ వంటి దిగ్గజ నటుడికి ఎదురు నిలిచే పాత్ర కావడంతో డింపుల్ రోల్ చాలా ఇంటెన్సివ్‌గా ఉండబోతోందట. ఈ డిఫరెంట్ కాస్టింగ్ సినిమాకు పెద్ద ప్లస్ అవుతుందని ఫిలిం నగర్ వర్గాలు భావిస్తున్నాయి. కమెగాస్టార్ ఒక సరికొత్త లుక్‌లో కనిపించబోతున్నారని, బాబీ ఈ పాత్రను చాలా స్టైలిష్‌గా డిజైన్ చేశారని టాక్.






# మరోమారు వాయిదా దిశగా పెద్ది

జూన్ 4 నుంచి 24కు మారినట్లు వార్తలు మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా తెరకెక్కుతున్న 'పెద్ది' సినిమాపై అంచనాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. దర్శకుడు బుచ్చిబాబు సానా కాంబినేషన్‌లో రూపొందుతున్న ఈ చిత్రం మల్టీ స్పోర్ట్స్ నేపథ్యంతో ప్రత్యేకంగా రూపొందుతోంది. ఇప్పటికే చిత్రీకరణ దాదాపు పూర్తయిందని, ఒక పాట మినహా మిగతా భాగం ముగిసినట్లు చిత్రబృందం తెలిపింది. ప్రస్తుతం ఆ చివరి పాట చిత్రీకరణ కొనసాగుతుండగా, విడుదల తేదీపై కూడా స్పష్టత వస్తోంది. ముందుగా జూన్‌లో సినిమా విడుదల అవుతుందని ప్రకటించిన మేకర్స్, ఖచ్చితమైన తేదీని మాత్రం వెల్లడించలేదు.




# కొత్త గృహంలోకి ప్రవేశించనున్న బన్నీ

## జూబ్లీహిల్స్‌లో ఖరీదైన ఇంటి నిర్మాణం

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పాన్ ఇండియా స్థాయిలో తన క్రేజ్‌ను రోజు రోజుకు పెంచుకుంటూ, సంపాదనలోనూ కొత్త రికార్డులు సృష్టిస్తున్నారు. 'పుష్ప' సినిమాతో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న ఆయన, సినిమాల ద్వారా మాత్రమే కాకుండా బ్రాండ్ ఎండార్స్‌మెంట్లు, భారీ రెమ్యునరేషన్లతో టాలీవుడ్‌లో అత్యధిక ఆదాయం పొందుతున్న నటులలో ఒకరిగా నిలిచారు. ఈ విజయాలకి తగ్గట్టుగానే ఆయన జీవనశైలిని కూడా విలాసవంతంగా తీర్చిదిద్దుకుంటున్నారు. ఇప్పటికే సినీ రంగంలోనే కాకుండా వ్యాపార రంగంలో కూడా అడుగుపెట్టిన బన్నీ, 'అల్లు స్టూడియోస్' నిర్మాణంతో తన విజన్‌ను చూపించారు. ఇప్పుడు అదే స్థాయిలో తన వ్యక్తిగత జీవితంలో కూడా ఓ భారీ ప్రాజెక్ట్‌ను పూర్తి చేసే దిశగా అడుగులు వేస్తున్నారు. హైదరాబాద్‌లోని అత్యంత ఖరీదైన ప్రాంతమైన జూబ్లీహిల్స్‌లో ఆయన నిర్మిస్తున్న కొత్త మేన్షన్ ప్రస్తుతం ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది.ఈ లగ్జరీ హౌస్ సుమారు 4 వేల చదరపు గజాల విస్తీర్ణంలో నిర్మితమవుతోంది. అత్యాధునిక సదుపాయాలు, ప్రీమియం ఇంటీరియర్స్, ప్రత్యేక డిజైన్‌లతో ఈ ఇంటిని అత్యంత ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతున్నారు. ముఖ్యంగా ఈ మేన్షన్ నిర్మాణానికి దాదాపు రూ.80 కోట్ల వరకు ఖర్చు చేస్తున్నట్లు సమాచారం. ఇది పూర్తయితే జూబ్లీహిల్స్‌లోనే అత్యంత ఖరీదైన మరియు స్టైలిష్ ఇళ్లలో ఒకటిగా నిలవనుంది. ఈ మేన్షన్ మరో ప్రత్యేకత ఏమిటంటే, ఇది మెగాస్టార్ చిరంజీవి నివాసానికి సమీపంలోనే ఉండటం.సినీ కుటుంబం మధ్య ఉన్న అనుబంధాన్ని ప్రతిబింబించేలా ఈ ఇంటి లొకేషన్ కూడా ప్రత్యేక ఆకర్షణగా మారింది. ప్రస్తుతం ఈ నిర్మాణం తుదిదశకు చేరుకోగా, ఈ ఏడాది చివర్లో అల్లు అర్జున్ తన కుటుంబంతో కలిసి గృహప్రవేశం చేయనున్నట్లు తెలుస్తోంది. అల్లు అర్జున్ నిర్మిస్తున్న ఈ కొత్త మేన్షన్ కేవలం ఒక ఇల్లు మాత్రమే కాదు.. ఆయన సాధించిన విజయాలకు ప్రతీకగా నిలిచే ఒక ల్యాండ్‌మార్క్‌గా మారబోతోందని అభిమానులు భావిస్తున్నారు.

Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434